DATE: 16-02-2022
prajamantalu, Jagitial
# ప్రజా మంటలు
తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 234
పేజీలు - 10
వెల: రూ 5/-
prajamantalu.com
బుధవారం
16 ఫిబ్రవరి, 2022
tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



ఉద్యోగాలివ్వని కేసీఆర్ మనకొద్దు
దళిత సీఎంతోనే తెలంగాణకు విముక్తి
5లో



కిషన్‌రెడ్డితో చర్చనా..?
సూర్యాపేటకు వెళితే బీజేపీ బాగోతం ప్రజలే చెబుతారు
5లో

## రాష్ట్రాలను బలవంతం చేయట్లేదు

రాష్ట్రాల అంగీకారం మేరకే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రకటన



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి15:** వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు బిగించాలని కేంద్రం బలవంతం చేస్తోందన్న తెలంగాణ సీఎం కేసీఆర్ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు మంగళవారం 'అపోహలు-వాస్తవాలు' పేరిట కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు బిగించాలని తాము ఏ రాష్ట్రాలను బలవంతం చేయట్లేదని కేంద్రం స్పష్టం చేసింది. సౌర విద్యుత్ కొనుగోలు చేయాలంటూ రాష్ట్రాలను ఒత్తిడి చేయడంలేదని వివరించింది. ఓపెన్ బిడ్ ల ద్వారానే కొనుగోలు ప్రక్రియ

- మిగతా 2లో

## లాలూ ప్రసాద్ దోషీనే

- దాణా కుంభకోణం కేసులో సంచలన తీర్పు
- తుదితీర్పు వెల్లడించిన రాంచీ ప్రత్యేక సీబీఐ కోర్టు
- ఫిబ్రవరి 18న శిక్షఖరారు



**రాంచీ,ఫిబ్రవరి15:** దాణా కుంభకోణం కేసుకు సంబంధించి ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్‌ను దోషిగా నిర్ధారించిన రాంచీలోని ప్రత్యేక సీబీఐ కోర్టు తీర్పునిచ్చింది. శిక్షల పరిమాణాన్ని ఫిబ్రవరి 18న ఖరారు చేయనున్నారు. దాణా కుంభకోణంలోని మరో నాలుగు కేసుల్లో ఇప్పటికే దోషిగా తేలిన లాలూ ప్రసాద్ చివరి కేసులో కూడా నిందితుడిగా ఉన్నారు. విచారణ సందర్భంగా కోర్టులో భౌతికంగా హాజరు కావడానికి ఆర్జేడీ అధినేత ఆదివారం రాంచీకి వచ్చారు. లాలూ ప్రసాద్‌కు సంబంధించిన రూ.139.35 కోట్ల డోరండా ట్రెజరీ దుర్వినియోగం కేసులో

- మిగతా 2లో



## నేటినుంచే మేడారం జనజాతర

గిరిజన జాతరకు భారీగా ఏర్పాట్లు

నేడు గద్దెనెక్కనున్న అమ్మవారు

భారీగా తరలివస్తున్న భక్తులు

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

5లో

## జైలు నుంచి విడుదలైన కేంద్రమంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా



2లో

## కేసీఆర్ నియంతృత్వానికి పరాకాష్ట

ప్రజలంతా బానిసలుగా ఉండాలన్న

## అహంకారం

- రాజ్యాంగాన్ని మారన్చాలన్న కుట్రలో భాగమే
- హుజూరాబాద్ ఓటమి తరవాత మతిభ్రమించిన మాటలు
- ఎరువుల సబ్సిడీని కొనసాగిస్తూనే ఉన్నాం
- సర్జికల్ స్ట్రయిక్స్‌పై కేసీఆర్ సర్టిఫికెట్ అవసరం లేదు
- మోడీ ఏడేళ్ల పాలనపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాం
- మీడియా సమావేశంలో కేసీఆర్‌కు సవాల్ విసిరిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి15:** తెలంగాణలో టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా నేతల మధ్య మాటల తూటాలు పేలతున్నాయి. టీఆర్ఎస్ నేతలు బీజేపీ నాయకులపై విమర్శలు చేస్తుంటే.. అది కూడా డైరెక్టుగా సీఎం కేసీఆర్ రంగంలోకి దిగి బీజేపిపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. దీంతో బీజేపీ నేతలు సైతం టీఆర్ఎస్ అధినేతతో సహా నేతలకు కౌంటర్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో

- మిగతా 5లో

## కేసీఆర్ రాజకీయ పోరాటానికి పెరుగుతున్న మద్దతు

మాజీ ప్రధాని దేవేగౌడ ఫోన్ చేసి అభినందనలు



హైదరాబాద్,ఫిబ్రవరి15: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సర్వత్రా మద్దతు లభిస్తున్నది. ఇప్పటికే మమతా బెనర్జీ ఫోన్ చేయగా తాజాగా

- మిగతా 2లో




## నదుల అనుసంధానంతో మరిన్ని తగాదాలు

నీటిని ప్రైవేట్‌పరం చేసే కుట్ర

దీనిని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించం

వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేందర్ సింగ్

**హైదరాబాద్,ఫిబ్రవరి15:** నదుల అనుసంధానం దేశానికి విపత్తు అని వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేందర్ సింగ్ స్పష్టం చేశారు. నదుల అనుసంధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన తేల్చిచెప్పారు. నదుల అనుసంధానం జరిగితే

- మిగతా 2లో

## హైదరాబాద్‌లో నకిలీ సర్టిఫికెట్ల ముఠా

వివిధ యూనివర్సిటీల పేరుతో సర్టిఫికెట్ల అమ్మకం

పదిమందిని అరెస్ట్ చేసిన నగర పోలీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి15:** హైదరాబాద్ నగరంలో పోలీసులు నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ మేరకు మలక్‌పేట్, ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అంతర్ రాష్ట్ర నకిలీ సర్టిఫికెట్ల ముఠాను నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ ఎడ్యుకేషన్ కన్‌స్టలెన్సీ నిర్వహిస్తున్న 10 మంది అంతర్‌రాష్ట్ర నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి భారీగా ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాల నకిలీ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా

- మిగతా 2లో



## కోమటిరెడ్డిని కలిసిన రేవంత్

కాంగ్రెస్ పోరాటాలపై ఇరునేతల చర్చ

మోడీ కోవర్టుగా పనిచేస్తున్న కేసీఆర్ అంటూ ఫైర్

పుట్టినరోజు ముందయినా నోటిఫికేషన్ ఇవ్వాలన్న కోమటిరెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి15: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరోసారి సీఎం కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. టీపీసీసీకి అధ్యక్షుడిగా నిమామకమైన తరువాత మొదటి సారి మంగళవారం రేవంత్ రెడ్డి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. ఆయనతో కలసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దగ్గరకు రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లి కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం బలమైన సంకేతాలు ఇచ్చేందుకే రేవంత్ రెడ్డి స్వయంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇంటికి వెళ్లి కలిసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మీడియాతో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

- మిగతా 2లో

## ప్రజానాడి




## కేసీఆర్‌ది అసలైన తెలంగాణ భాష



దమ్ముంటే ప్రాజెక్టుకు జాతీయహోదా తెప్పించు

కిషన్‌రెడ్డిపై మండిపడ్డ మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్,ఫిబ్రవరి15:** తెలంగాణ ఏర్పాటును కేంద్రమంత్రి అమిత్ షా బ్లాక్ డే అన్నారని మంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కేసీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల వాడుక భాషనే కేసీఆర్ మాట్లాడతారన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టే భాష బీజేపీదని, కేసీఆర్ ప్రశ్నలకు దమ్ముంటే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సొల్లు పురాణం వద్దని, చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ చేయాలని హరీశ్ రావు సూచించారు. ఎస్టీ, మైనారిటీ రిజర్వేషన్ పెంచాలని, అది జరగాలంటే రాజ్యాంగం మార్చాలనడం తప్పా అని ప్రశ్నించారు. జాతీయ ప్రాజెక్టు, ఐఐఎం, ఐఐటీ ఇవ్వమని కిషన్ రెడ్డి ఎందుకు అడగడం లేదని మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. ఏ విషయంలోనూ కేంద్రం నుంచి రాష్ట్రానికి మద్దతు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌ను విమర్శించడం సరికాదు.. దమ్ముంటే తెలంగాణలోని ఏ ప్రాజెక్టుకు అయినా జాతీయ హోదా తీసుకురా అని కిషన్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణ ప్రజలు బానిస సంకెళ్లను బద్దలు కొట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. దేశ ప్రజలను ఇవాళ బీజేపీ నాయకులు బానిసలుగా చూస్తున్నారు. బానిసత్వానికి వ్యతిరేకమైన కేసీఆర్‌ను విమర్శించడం సరికాదు. ప్రజలు

- మిగతా 2లో

# రాష్ట్రాలను బలవంతం చేయట్లేదు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్నట్టు తెలిపింది. విద్యుత్ మీటర్లు, విద్యుత్ కొనుగోళ్ల అంశం రాష్ట్రాల ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. పునరుత్పాదక విద్యుత్ కొనాలని తాము ఎక్కడా చెప్పలేదని, కేసీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని కేంద్రం తెలిపింది.

అసలు, ఫలానా వారి నుంచే విద్యుత్ కొనాలని చెప్పలేదని, ఏ రాష్ట్రం ఎవరినుంచైనా కొనుగోలు చేయవచ్చని స్పష్టం చేసింది. సీఎం పదవిలో ఉన్న కేసీఆర్ అబద్ధాలు మాట్లాడుతున్నారని కేంద్రం విమర్శించింది. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు కేంద్ర సంస్థలు 55 వేల కోట్లు అప్పుగా ఇచ్చాయని తెలిపింది. 'ఒక సంస్థ నుంచి మాత్రమే సౌరవిద్యుత్ కొనుగోలు చేయాలనడం పూర్తిగా అవాస్తవం. సొంతంగా బిడ్‌లు వేసి.. వాటికి అనుగుణంగా కొనుగోలు చేసే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉంది. ఇందుకు సంబంధించి సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ కూడా ఓపెన్ బిడ్‌లను ఆహ్వానిస్తుంది. ఇవి అత్యంత పోటీతత్వంతో కూడుకున్నవి. ఇందులో తక్కువ టారిఫ్‌ను కోట్ చేసిన సంస్థలను మాత్రమే ఎంపిక చేస్తారు. ఆ తర్వాత ఆ బిడ్‌ల నుంచి ఆయా రాష్ట్రాలు తమ అవసరాన్ని బట్టి విద్యుత్ కొనుగోలు చేసుకుంటాయి. బిడ్‌లలో ఖరారు చేసిన ధరకు కొనుగోలు చేయడమా? లేదా? అనే నిర్ణయం రాష్ట్రాలదే. లేదంటే రాష్ట్రాలే స్వయంగా బిడ్లను ఆహ్వానించవచ్చు. అందుచేత ముఖ్యమంత్రి చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవం' అని ఆర్.కె.సింగ్ పేర్కొన్నారు. 'శిలాజ ఇంధన వినియోగాన్ని పూర్తిగా తగ్గించి శిలాజేతర ఇంధన వనరుల వైపు అడుగులు వేయడంలో భాగంగా అంతర్జాతీయంగా ఆయా దేశాలు తీసుకున్న నిర్ణయం. పర్యావరణ క్షీణత, పెరుగుతోన్న ఉద్గారాలు, భూతాపం వంటి వాటిని తగ్గించే లక్ష్యంతో ముఖ్యమైన దేశాలన్నీ ఇప్పటికే పునరుత్పాదక శక్తి వినియోగిస్తామని వాగ్దానాలు చేస్తున్నాయి. ఇందుకు శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాలు 2050 నాటికి జీరో ఉద్గారాల సాధనకు వారి లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నాయి. 2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. పునరుత్పాదక శక్తి కూడా అందులో భాగమే' అని ఆర్.కె.సింగ్ వెల్లడించారు.'జలవిద్యుత్‌శక్తి పైనా ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆయన చెప్పిన జలవిద్యుత్ సామర్థ్యం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ , రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ ఇచ్చిన రుణాల కారణంగానే నిర్మించబడ్డాయి, నిర్మాణంలో ఉన్నాయి. ఈ రెండు కూడా కేంద్ర సంస్థలే. కాళేశ్వరం, పాలమూరుతోపాటు ఇతర ప్రాజెక్టుల కోసం పీఎఫ్‌సీ, ఆర్ఈసీ కలిసి రూ.55వేల కోట్ల రుణం అందించాయి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలపాలి' అని కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి ఆర్.కె.సింగ్ వివరించారు.

# లాలూ ప్రసాద్ దోషినే

మొదటిపేజీ తరువాయి..

జనవరి 29న వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్



చేసింది.ప్రసాద్‌తో సహా 99 మంది నిందితులపై ప్రత్యేక సీబీఐ కోర్టు జడ్జి ఎస్కే శశి గత ఏడాది ఫిబ్రవరి నుంచి విచారణను పూర్తి చేశారు. చివరి నిందితుడు శైలేంద్ర కుమార్ తరపున వాదనలు జనవరి 29న పూర్తయ్యాయి. తీర్పు వెలువడే రోజున నిందితులందరూ భౌతికంగా కోర్టులో హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. అయితే 1996లో దాణా కుంభకోణం కేసు వెలుగులోకి వచ్చింది. దాణ కేసులో 1997లో లాలును నిందితుడిగా సీబీఐ చేర్చింది. 25 ఏళ్ల తర్వాత లాలూప్రసాద్ యాదవ్ కేసులో సీబీఐ కోర్టు తుది తీర్పునిచ్చింది.

# తెలంగాణ గాంధీ సీఎం కెసిఆర్

## పాలకుర్తిలో కెసిఆర్ జన్మదిన సేవాకార్యక్రమాలు
## సేవాలాల్ జయంతి ఉత్సవాల్లోనే పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

వరంగల్,ఫిబ్రవరి15: తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను నిజం చేసిన మహానుభావుడు కేసీఆర్ అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొనియాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ గాంధీ అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి దయాకర్ రావు సుడిగాలి పర్యటనలు చేశారు. పాలకుర్తిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం దేవరుప్పులలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పుట్టిన రోజు అంటే మనందరికీ పుట్టిన రోజు అని చెప్పారు. కేసీఆర్ పుట్టిన రోజును మనమంతా పండుగలా చేసుకోవాలన్నారు. తెలంగాణ గాంధీ సీఎం కేసీఆర్ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు. ఇవాళ తెలంగాణ పల్లెలన్నీ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పల్లెప్రగతి కార్యక్రమంతో ఇవాళ పల్లెలన్నీ పచ్చగా, పరిశుభ్రంగా, స్వయం సమృద్ధిగా తయారయ్యాయని పేర్కొన్నారు. మన అందరి బంధువు.. ఆత్మ బంధువు, పేదల పెన్నిధి, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ సారథి సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సమాజానికి నిజమైన సేవకుడు, అహింస పాపమని, మత్తు, ధూమపానం శాపం అని హితవు పలికిన గొప్ప వ్యక్తి సంత్ సేవాలాల్ మహరాజ్ అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా జిల్లాలోని దేవరుప్పులలో జరిగిన వేడుకల్లో పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సేవాలాల్ మహరాజ్ బంజారా జాతికే కాదు యావత్ జాతికే ఆదర్శ పురుషుడయ్యారని కొనియాడారు. బంజారా జాతిని మంచి మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహరాజ్ ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, లాంటి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. మూఢ నమ్మకాలను నమ్మొద్దు అని ప్రజలకు చెప్పిన గొప్ప సంఘ సంస్కర్తఅని ప్రశంసించారు. జీవితమంతా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమర యోధుడు సేవాలాల్ అని ఆ మహనీయుడి మార్గంలో మనమంతా నడువాలని పిలుపునిచ్చారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని సీఎం కేసీఆర్ అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు.

# జైలు నుంచి విడుదలైన కేంద్రమంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా



లఖీంపూర్ ఖేరి,ఫిబ్రవరి15: దేశవ్యాప్తంగా సంచలం సృష్టించిన లఖీంపూర్ ఖేరి లో జరిగిన హింసాత్మక ఘటనలో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్రమంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా కు బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆశిష్ మిశ్రా జైలు నుంచి విడుదలయ్యారు. ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆశిష్ మిశ్రాకు అలహాబాద్ హైకోర్ట్ లక్నో బెంచ్ గత వారం బెయిల్ మంజూరు చేసింది. బెయిల్‌పై విడుదలకు ముందు నిబంధనల ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతే విడుదల చేసినట్టు లఖీంపూర్ ఖేరి జైలు సూపరింటెండెంట్ పీపీ సింగ్ తెలిపారు. అయితే.. రూ.3లక్షల చొప్పున ఇద్దరి పూచీకత్తు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించిందన్నారు. నగరం వదిలి వెళ్లే అంశంపై ఎలాంటి ఆంక్షలు లేవని పేర్కొన్నారు. జైలు నుంచి విడుదలైన అనంతరం కేంద్రమంత్రి అజయ్ మిశ్రా తన కుమారుడు ఆశిష్ మిశ్రా నివాసానికి చేరుకున్నారు. లఖింపూర్ ఖేరి కేసులో నిందితుడిగా ఉన్న ఆశిష్ గత అక్టోబర్ మాసంలో అరెస్టయ్యారు. అనంతరం పలుమార్లు బెయిల్ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అయితే, ఉత్తర్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు మొదలైన రోజే భాజపా నేత ఆశిష్ మిశ్రాకు బెయిల్ లభించడం గమనార్హం. కాగా.. లఖీంపూర్ కేసులో.. గత అక్టోబర్ 9న ఆశిష్ మిశ్రాను అరెస్ట్ చేసిన పోలీసులు విచారించి రిమాండ్‌కు తరలించారు. అయితే పలుమార్లు బెయిల్ నిరాకరించిన కోర్టు గత గురువారం బెయిల్ మంజూరు చేసింది. అయితే.. యూపీ ఎన్నికలు ప్రారంభం రోజే మిశ్రాకు బెయిల్ లభించడంపై పలు పార్టీలు ఆగ్రహం వ్యక్తంచేశాయి. గత ఏడాది అక్టోబర్ 3న కేంద్రం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన నిరసన ప్రదర్శనలో రైతుల మీదుగా వాహనాలు దూసుకెళ్లడంతో నలుగురు రైతులతోపాటు కారు డ్రైవర్, జర్నలిస్టు, మరో ఇద్దరు కలిపి మొత్తం 8 మంది మృతి చెందారు. రైతులపైకి దూసుకెళ్లిన వాహనాల్లో కేంద్ర మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా నడుపుతున్నాడనే అభియోగంపై అరెస్టు చేశారు. ఈ ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించి చార్జిషీట్ దాఖలు చేసింది.

# కేసీఆర్‌ది అసలైన తెలంగాణ భాష

మొదటిపేజీ తరువాయి..

బీజేపీని నమ్మే స్థితిలో లేరు. కిషన్ రెడ్డికి దమ్ముంటే.. తెలంగాణలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు హోదా ఇప్పించాలి. అప్పుడు మేం వచ్చి ఎయిర్‌పోర్టులోనే ఆయనకు దండలు వేస్తాం. నదుల అనుసంధానం జరిగితే తెలంగాణ సస్యశ్యామలం అవుతదని కిషన్ రెడ్డి అంటున్నారు. గోదావరి నీళ్లను కృష్ణాకు, కృష్ణా




నుంచి పెన్నాకు, పెన్నా నుంచి కావేరికి నీళ్లను తీసుకుపోతామని అంటున్నారు. తెలంగాణ నీళ్లను కర్ణాటకు, తమిళనాడుకు తీసుకుపోతే మనం సమర్థించాలటా? అసలు కిషన్ రెడ్డి ఏ రాష్ట్ర ప్రయోజనాల కోసం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. తెలంగాణ భూభాగానికి సరిపోయిన నీళ్లను కేటాయించిన తర్వాతే మిగతా రాష్ట్రాలకు తీసుకెళ్లాలి అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భాష గురించి మాట్లాడే హక్కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేదు అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో మాట్లాడిన భాషే కేసీఆర్ ఇవాళ మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రజల భాషను కేసీఆర్ మాట్లాడుతారు. మీది మతాల మధ్య చిచ్చు పెట్టే భాష. మతాల పట్ల ద్వేషాన్ని రెచ్చగొట్టే భాష మీది. కేసీఆర్‌ది ప్రజల భాష, సామాన్య ప్రజల భాష, పల్లెల్లో రైతులు మాట్లాడుకునే భాష అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కిషన్ రెడ్డికి అమరవీరుల గురించి మాట్లాడే అర్హత లేదు. అమరవీరుల స్థూపం కూడా తాకే అర్హత ఆయనకు లేదు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసి, ఢిల్లీని కూకటివేళ్లతో కదిలించి తెలంగాణను సాధించారు. సీమాంధ్ర నాయకులు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి తెలంగాణ ఏర్పాటును అడ్డుకున్నారు. ఎంతో మంది తెలంగాణ బిడ్డలు త్యాగాలు చేశారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామా చేశారు. యెండల లక్ష్మీనారాయణ రాజీనామా చేశారు. కిషన్ రెడ్డి రాజీనామా చేయకుండా పదవిని పట్టుకున్నారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడలేదు. జై ఆంధ్రా ఉద్యమానికి నాయకత్వం వహిస్తానని,, 2011, డిసెంబర్ 8న కిషన్ రెడ్డి ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ట్వీట్ చేశారు. రాజీనామా చేయకుండా ముఖం చాటేసి.. ఇవాళ సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారు. తెలంగాణ సమాజానికి వెన్నుపోటు పొడిచారు. యెండల లక్ష్మీనారాయణను గెలిపించుకునే పరిస్థితి నీకు లేదు. సొంత పార్టీ కాకపోయినా తెలంగాణ కోసం కేసీఆర్ యెండలను గెలిపించారు. అమరుల గురించి మాట్లాడే నైతికత కిషన్ రెడ్డికి లేదు అని హరీశ్‌రావు అన్నారు.

తెలంగాణ వచ్చింది కాబట్టే ఇవాళ కేంద్ర మంత్రివి అయ్యావు. 2019, ఆగస్టు 6న ఆర్టికల్ 370 మీద చర్చ జరిగినప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై అమిత్ షా అడ్డగోలుగా మాట్లాడారు. విద్వేషాన్ని చిమ్మారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును బ్లాక్ డేగా వర్ణిస్తే.. కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా కిషన్ రెడ్డి బల్లలు చరిచారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ దెబ్బతీసే విధంగా మాట్లాడితే కిషన్ రెడ్డి బల్లలు చరిచారు. మా చరిత్రను కించపరిచేలా మాట్లాడుతున్నావు అని మోదీని, అమిత్ షాను ఏనాడూ కిషన్ రెడ్డి నిలదీయలేదు అని మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ అడిగిన దానికి సూటిగా సమాధానం చెప్పకుండా కిషన్ రెడ్డి అడ్డగోలు వాదనలు చేస్తున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఎఫ్‌సీఐకి బడ్జెట్‌లో రూ. 65 వేల కోట్లు కోత పెట్టారని కేసీఆర్ అడిగారు. ఉపాధి హామీకి రూ. 25 వేల కోట్లు తగ్గించారు. ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు రిజర్వేషన్ పెరగాలని కేసీఆర్ కోరారు. హైదరాబాద్‌కు వరదలు వస్తే కేంద్రం నుంచి నిధులు ఏమైనా మీరు ఇప్పించారా? తెలంగాణకు ఒక్క ట్రిపుల్ ఐటీ ఇవ్వలేదు. రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు అయినా మీరు తెచ్చారా? మేడారం జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించి.. రాష్ట్ర ప్రభుత్వం రూ. 364 కోట్లు ఇచ్చింది. మీరు ఇచ్చింది కేవలం రూ. 2.5 కోట్లు మాత్రమే. వీటన్నింటిపై కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలి. పేదల కడుపుకొట్టి గద్దలకు పంచి పెడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## నదుల అనుసంధానంతో
# మరిన్ని తగాదాలు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రాల మధ్య తగాదాలు వస్తాయన్నారు. మిగులు జలాలు ఉన్నాయని ఏ రాష్ట్రం అంగీకరించలేదు అని ఆయన పేర్కొన్నారు. అనుసంధానమంటే నీటిని ప్రయివేటు, వాణిజ్యపరం చేయడమే అని చెప్పారు. నదుల అనుసంధానం అవినీతికి ఆజ్యం పోస్తుందని మండిపడ్డారు. అనుసంధానిం చాల్సింది నదులను కాదు.. నదులతో మనషుల మేథస్సు, హృదయాన్ని అని రాజేందర్ సింగ్ సూచించారు.

కేంద్రం నదుల అనుసంధానాన్ని చేపడితే గాంధీజీ మార్గంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. నగరంలోని జలసౌధలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ సింగ్ ప్రసంగించారు. నీటి పారుదల విషయంలో ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలంగాణ సీఎం కేసీఆర్‌ను చూసి నేర్చుకోవాలని రాజేందర్ సింగ్ సూచించారు. సాగునీటిరంగంలో సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలు అన్ని రాష్ట్రాలు అనుసరించాలన్నారు. సీఎం కేసీఆర్ విజ్ఞప్తి మేరకు వాటర్ యూనివర్సిటీ నెలకొల్పాలి. వ్యవసాయానికి, ఇతర రంగాలకు క్రమం తప్పకుండా నీటిని అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని రాజేందర్ సింగ్ పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో పైపుల ద్వారా
మంచినీటి సరఫరా చేయడం హర్షణీయం. తెలంగాణలో ఎక్కడా ట్యాంకర్ల ద్వారా నీటిని ప్రజలకు అందించే పరిస్థితి లేదు అని ఆయన స్పష్టం చేశారు. లివర్ లిటరసీ మూవ్‌మెంట్‌ను త్వరలోనే ప్రారంభం చేస్తున్నామని, ఇందులో ప్రజలు భాగస్వాములు కావాలి అని రాజేందర్ సింగ్ పిలుపునిచ్చారు. నీటికి సంబంధించి దేశ ప్రజలకు కావాల్సిన మ్యానిఫెస్టోను జాతీయ సదస్సులో విడుదల చేస్తాం అని చెప్పారు. సుప్రీంకోర్టు సూచనలతో 1992లో 25 వేల మైనింగ్ కంపెనీలు మూసివేశారు. తరువాత భూగర్భ జలాలు ఉబికి వచ్చి నీటి సమస్య పరిష్కారం అయిందని రాజేందర్ సింగ్ గుర్తు చేశారు. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం చాలా బాగుంది. సర్వాంగ సుందరంగా దేవాలయాన్ని తీర్చిదిద్దారు అని రాజేందర్ సింగ్ కొనియాడారు. మూడు చెరువుల నుంచి దేవాలయానికి నీరు సరఫరా చేస్తున్నారు. ప్రకృతిని ప్రేమిస్తే మనుషులకు బలమైన శక్తి సిద్ధిస్తుంది. సీఎం కేసీఆర్‌ను చూసి దేశం నేర్చుకోవాల్సిందే అని ఆయన పేర్కొన్నారు. దేశానికి సీఎం కేసీఆర్ రోల్ మెడల్ అని రాజేందర్ సింగ్ చెప్పారు.

# కోమటిరెడ్డిని కలిసిన రేవంత్

మొదటిపేజీ తరువాయి..

భవిష్యత్‌లో కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తామన్న వాతావరణం సృష్టించేందుకే కేసీఆర్ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలను గందరగోళంలో పడేసేందుకు కేసీఆర్ ప్రయత్నం



చేస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా కేసీఆర్ మోడీ కోవర్ట్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. యూపీఏ భాగస్వామ్య పార్టీలను కేసీఆర్ చీల్చే ప్రయత్నం చేస్తున్నారని, మోడీ కోసమే కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. థర్డ్ ఫ్రంట్ కాదు సుఫారీ గ్యాంగ్ అంటూ ఆయన మండిపడ్డారు. కేసీఆర్‌ను నమ్మే ప్రసక్తే లేదని, టీఆర్ఎస్, కాంగ్రెస్ ఎప్పటికీ కలవబోవని ఆయన స్పష్టం చేశారు. మీ బర్త్‌డేకు ముందు ఉద్యోగ నోటిఫికేసన్లు ఇవ్వండని ఆయన అన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ..నిరుద్యోగుల బలిదానాలతో సాధించిన తెలంగాణలో ఉద్యోగాలు లేక.. రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం తన పుట్టిన రోజు సందర్భంగానైనా నోటిఫికేషన్స్ ఇవ్వాలని ఆయన సూచించారు. ధనిక రాష్ట్రమన్న సీఎం ధాన్యం కొనలేడా అని ప్రశ్నించారు. తెలంగాణలో కేవలం మూడు నియోజవర్గాలే రాష్ట్రమా అని నిలదీశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనకడుగువేయక తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుంటామన్నారు. కేవలం ఎన్నికలు వచ్చినప్పుడే కేసీఆర్ కు నోటిఫికేషన్లు గుర్తుకొస్తాయని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యతిరేకి అయిన ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మూడు డీఎస్సీలు ప్రకటించాడని.. అదే ప్రత్యేక తెలంగాణకు సీఎం అయిన కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కనీసం తన పుట్టిన రోజునాడైనా కేసీఆర్ ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.

## కేసీఆర్ రాజకీయ పోరాటానికి
# పెరుగుతున్న మద్దతు

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని, జనతాదళ్ (సెక్యులర్) జాతీయ అధ్యక్షుడు హెచ్‌డీ దేవేగౌడ మద్దతు తెలిపారు. సీఎం కేసీఆర్ పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దేశంలో మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నందుకు సీఎం కేసీఆర్‌ను దేవేగౌడ అభినందించారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్‌కు దేవేగౌడ ఫోన్



చేశారు. దేవేగౌడ మాట్లాడుతూ రావు సాబ్ మీరు అద్భుతంగా పోరాడుతున్నారు. మతతత్వ శక్తుల మీద ఎవరమైనా పోరాటాన్ని కొనసాగించాల్సిందే. దేశ లౌకికవాద సంస్కృతిని, దేశాన్ని కాపాడుకునేందుకు మేమందరం మీకు అండగా వుంటాం? మీ యుద్ధాన్ని కొనసాగించండి.. మా సంపూర్ణమద్దతు మీకు ఉంటుంది అంటూ దేవేగౌడ తన మద్దతును ప్రకటించారు. తాను త్వరలోనే బెంగళూరుకు వచ్చి సమావేశమవుతానని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దేవేగౌడకు తెలిపారు.

# హైదరాబాద్‌లో నకిలీ సర్టిఫికెట్ల ముఠా

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ..నకిలీ సర్టిఫికెట్లతో ఉన్నత విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిపోయింద న్నారు. మలక్‌పేటలో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ కన్‌స్టలెన్సీ పేరుతో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఒక్కో డిగ్రీకి ఒక్కో రేటు వసూలు చేస్తున్నారని.. తల్లితండ్రులకు తెలిసే విద్యార్థులు నకిలీ సర్టిఫికెట్స్ కొనుగోలు చేస్తున్నారని సీవీ ఆనంద్ తెలిపారు. నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న రెండు ముఠాలను అరెస్ట్ చేసి వారి నుంచి నకిలీ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులను టార్గెట్‌గా చేసుకుని వారికి నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు అమ్ముతున్నారన్నారు. ప్రధాన నిందితుడు శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి శ్రీసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ కన్‌స్టలెన్సీ పెట్టాడని.. టెలీకాలర్లు ఫెయిల్ అయిన విద్యార్థులకు కాల్ చేసి వారిని రప్పిస్తున్నారని తెలిపారు. బీటెక్ సర్టిఫికెట్లు ఇవ్వాలి అంటే రూ.3 లక్షలు, బీఎస్సీ సర్టిఫికెట్ కావాలంటే రూ.1.7 లక్షలు, బీకాం సర్టిఫికెట్ కావాలంటే రూ.1.50 లక్షలు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కేసులో మధ్యప్రదేశ్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కేతన్ సింగ్ సహాయంతోనే ఈ దందా కొనసాగుతుందని హైదరాబాద్ సీపీ పేర్కొన్నారు. యూనివర్సిటీ చైర్మన్ కూడా సంబంధాలు ఉన్నట్లు తేలిందని.. దీనిపై విచారణ చేస్తున్నామని తెలిపారు. ప్రైడ్‌ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో కూడా మరో ముఠా ఇలాగే దందా చేస్తున్నారన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులను టార్గెట్ చేసుకుని ఒక్కో సర్టిఫికెట్‌ను లక్షల్లో అమ్ముతున్నారని తెలిపారు. యూనివర్సిటీ చెందిన 8 నకిలీ సర్టిఫికెట్లు, మధ్యప్రదేశ్‌లోని స్వామి వివేకానంద యూనివర్సిటీకి చెందిన 24 సర్టిఫికెట్లు, యూపీకి చెందిన గ్లోకల్ యూనివర్సిటీ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుల నుంచి రబ్బర్ స్టాంపులు, వివిధ యూనివర్సిటీల పేరుతో నకిలీ సర్టిఫికెట్లను సీజ్ చేశామన్నారు. ఇంకా హైదరాబాద్‌లో మరో 5 నకిలీ సర్టిఫికెట్ల ముఠాలు ఉన్నట్లు గుర్తించామని, వారిని త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు.

# రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద యువకుడి నిర్లక్ష్యం

## ప్రాణాలతో బయటపడడంతో తప్పిన ముప్పు

ముంబయి,ఫిబ్రవరి15: రైల్వే లెవల్ క్రాసింగ్ దాటుతుండగా ద్విచక్రవాహనదారున్ని ట్రైన్ ఢీకొట్టిన సంఘటనలో ఓ యువకుడు తృటిలో తప్పించుకున్నాడు. ఒళ్లు గగుర్పొడిచే ఈ ఘటన ముంబైలో జరిగింది. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సీసీటీవీ, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... ముంబై రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే లెవల్ క్రాసింగ్ ఉంది. ట్రైన్ వస్తోందన్న సమాచారంతో ఆ క్రాసింగ్ ను మూసివేశాడు గేట్?మేన్. దీంతో క్రాసింగ్ కు ఇరువైపుల చాలామంది వాహనదారులు నిలిచిపోయారు. కానీ ఓ ద్విచక్రవాహనదారుడు మాత్రం ఇవేం పట్టించుకోలేదు. ఇంటికి త్వరగా వెళ్లాలనే తొందరలో ట్రాఫిక్ రూల్స్ మరిచాడు. నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. గేట్‌మేన్, తోటి వాహనదారులు హెచ్చరిస్తున్నా లెక్క చేయకుండా తన బైక్ ను స్టార్ట్ చేశాడు. స్పీడ్ గా ముందుకు పోనిచ్చాడు. కానీ బైక్ ట్రాక్ మీదకి రాగానే అటుగా దూసుకొస్తున్న ట్రెయిన్ని÷– గమనించిన ఆ యువకుడు.. రన్నింగ్ బైక్ మీద నుంచి వెనక్కి దూకాడు. అతడు అలా దూకాడో లేదో శరవేగంతో బైక్ ను ఢీకొడుతూ దూసుకెళ్లింది రాజధాని సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్. సెకన్ల తేడాతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడా యువకుడు. అక్కడున్నవారంతా ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. అనంతరం ఆ యువకుడికి గట్టి క్లాస్ కూడా తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డు అయ్యాయి. ఇప్పుడు ఈ వీడియో వైరల్ కావడంతో రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే ఇలాంటి ప్రమాదాలే జరుగతాయని కొందరూ, రూల్స్ బ్రేక్ చేసేవారికి ఇలాంటి వీడియోలు చూపించాలని మరికొందరూ కామెంట్లు చేస్తున్నారు.



ఈనెల 17న తెలంగాణ రాష్ట్ర ప్రదాత, సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించాలన్న పిలుపు మేరకు కరీంనగర్‌లో తొలి రోజున తెలంగాణ చౌక్‌లో అన్నదానంలో పాల్గొన్న మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు

## ఆక్సిడెంట్‌కు గురైన వారిని సొంత కారులో పంపి మానవత్వం చాటుకున్న మంత్రి గంగుల

**కరీంనగర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** సిద్దిపేట దగ్గర రామునిపట్ల సమీపంలో ఈరోజు కారు ప్రమాదం జరిగింది. ఆ మార్గంలో హైదరాబాద్ వెళ్తున్న రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ఘటనను చూసి వెంటనే స్పందించి కారు ప్రమాదంలో గాయపడిన వారిని హుటా హుటిన తన కార్ లో తన వ్యక్తి గత సిబ్బందిని తోడుగా



పంపి సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకి మెరుగైన వైద్యం కోసం పంపించారు. అక్కడి డాక్టర్లతో మాట్లాడి సరైన వైద్య సాయం అందించాలని ఆదేశించారు. స్విఫ్ట్ డిజైర్ కారును నడుపుతున్న వ్యక్తి అదుపు తప్పి కల్వర్టుకు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సహాయంతో వారిని ఆసుపత్రికి పంపిచారు. కారును నడుపుతున్న వ్యక్తి అతని భార్య, కూతురు, అల్లుడు, మరొకరు మొత్తం ఐదుగురు ఉన్నారు. బాదితులు హైదరాబాద్ వాసులు కాగా కరీంనగర్ కు ఫంక్షన్ కు వెళ్లి తిరిగి హైదరాబాద్ వస్తుండగా ఈ ఘటన జరిగింది.

## నాయీ బ్రాహ్మణులపై కేంద్రం కుట్రలు వెంటనే ఆపాలి

**- గుంజపడగు హరిప్రసాద్**

**కరీంనగర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** నాయీబ్రాహ్మణులకు మరియు రజకులకు కేసీఆర్ ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్ మీద కేంద్ర ప్రభుత్వంకుట్రలు చేస్తే బిజెపి పార్టీకి తెలంగాణ ఉన్న నాయీబ్రాహ్మణులు అందరూ బోదగుండు కొట్టడం ఖాయం అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కరీంనగర్ ఏర్పాటు



చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు రజకులకు ఉచితంగా అందే 250 యూనిట్లు విద్యుత్ పథకాన్ని నూతన సంస్కరణల పేరుతో ఎత్తివేయ్యలని చూస్తే రాష్ట్రంలో ఉన్న నాయీబ్రాహ్మణులు, రజకులు కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజేయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి శావనపల్లి రాజు, కొత్వాల అశోక్, గర్శకుర్తి విద్యసాగర్, మరియు రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తకొండ రాజయ్య, జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్, యువజన విభాగం అధ్యక్షుడు జంగలపల్లి శంకర్ పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం భవిత దివ్యాంగుల పాఠశాలలో పండ్లు, పుస్తకాలు, అవసరమైన వస్తువులను పంపిణీ చేసిన టీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణ రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మరియు పార్టీ నాయకులు

## సిఎం కేసిఆర్ జన్మదినం, వృద్ధాశ్రమంలో అన్నదానం

**కరీంనగర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముందస్తు జన్మదిన వేడుకల్లో కరీంనగర్ పట్టణంలోని



వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరీ శంకర్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీ.వి. రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, డివిజన్ కార్పొరేటర్ మేచినేనీ వనజ అశోక్ రావు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో ఎల్లమ్మ బోనాల మరియు జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్.

# పొన్నాల లక్ష్మయ్య జన్మదినం

## చీరల పంపిణి, రక్తదానం, అన్నదానం

**జనగామ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య పుట్టినరోజు సందర్భంగా మంగళవారం జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో వితంతువులకు చీరల పంపిణి, స్వచ్ఛంద రక్తదానం, పేదలకు మహా అన్నదానం చేశారు.

**సోషల్ మీడియా ఆధ్వర్యంలో....**

సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి వృధాశ్రమంలో చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ నియోజకవర్గ ఇంఛార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగల కల్యాణి, పిఎసిఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు బాల్దే కమలమ్మ పాల్గొని చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. జనగామ నియోజకవర్గ నుంచి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి రాణించి అభివృద్ధి పరుగులు పెట్టించి ఏఐసీసీ పెద్దలలో తనకంటూ ఒక్క బ్రాండ్ ని క్రీట్ చేసి రైతు పక్షపాతి పొన్నాల అని కొనియాడారు. సబ్ స్టేషన్లు, రోడ్లు, భవనాలు ఇందిరమ్మ ఇళ్లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన అభివృద్ధి ప్రధాత పొన్నాల లక్ష్మయ్య అని అన్నారు. జనగామ పరిధిలో ఉన్న జలవనరులతో సస్యశ్యామలంగా ఉంది అంటే పొన్నాల లక్ష్మయ్య కృషి తోనే తెలంగాణా లో ఒక్క ప్రాంతం అంటే నియోజకవర్గ పరిధిలో అత్యధిక డ్యామ్ లు ఉన్న ప్రాంతం జనగామ పొన్నాల లక్ష్మయ్య కృషితో కట్టిన డ్యామ్ లు ఎన్నో ఉన్నాయని అన్నారు. మల్లన్నసాగర్, అశ్వరావ్ పల్లి, స్టేషన్ ఘన్ పూర్, చీటా కోడూరు, బొమ్మకూర్, కన్నె బోయినగూడెం, లద్నూర్ వెల్దండ, తపాస్ పల్లి, నవాబ్ పేటలో భారీ నీటి పారుదాల శాఖ మంత్రిగా పొన్నాల లక్ష్మయ్య సేవలు మరవ లేనివి అన్నారు. మచ్చ లేని నాయకుడిగా పేదోళ్ల సేవకుడిగా కరువు నేలలపై గోదావరి నీళ్లు పారించి బీడు భూములను పచ్చగా చేసి ఆపర భగీరదుడు



పొన్నాల అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జనగామ అధ్యక్షుడు వేమల్ల రాజనర్సింహ రెడ్డి, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు లోకుంట్ల ప్రవీణ్, ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్ చౌడరం ఎంపిటిసి సలేంద్ర శ్రీనివాస్, వెంకిర్యాల ఎంపిటిసి పరుశురాములు, బండారు శ్రీనివాస్, మరిగడి గ్రామ శాఖ అధ్యక్షుడు వట్నాల రామకృష్ణ, మండల సోషల్ మీడియా కన్వీనర్ లు యాసారపు పరుశురాములు, తాటి కనుకస్వామి, పొన్నాల యువసేన జనగామ పట్టణ అధ్యక్షులు కందుల రాజు, మదూరు రాజు కసాని విజయ్ పాల్గొన్నారు.

**మెగా రక్తదాన శిబిరం**

జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. జనగామ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి మండలాల్లో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని జనగామ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్త దాన దాతలు ధర్మ సంతోష్ రెడ్డి, అల్లం ప్రదీప్ రెడ్డి, కొన్నే మహేందర్ రెడ్డి, సలేంద్రి శ్రీనివాసు, లోకుంట్ల ప్రవీణ్, గాదె అనిల్, మద్దెల ప్రసాద్, తెల్జిరి వెంకటేష్, కర్రే రాజ శేఖర్, నామాల రాజు, కార్ల నర్సింహా రెడ్డి, ఎండీ యాసిన్, కల్లే రాజు, బత్తిని నిఖిల్ తదితరులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, వత్నాల రామకృష్ణ, కురాకుల నాగరాజు, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ యాసారపు పర్శరాములు దర్మేందర్, లింగాల నర్సిరెడ్డి, కొమ్మురాజుల పర్శరాములు, రమేష్, తొట్టే నరేందర్, ముక్కెర యాదగిరి, కుకట్ల గణేష్ పాల్గొన్నారు.

**మహా అన్నదానం**

జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఏ ముఖ్యమంత్రి నియోజకవర్గంలో లేనన్ని రిజర్వాయర్లు జనగామకు తీసుకువచ్చి సస్యశ్యామలం చేసిన ఘనత పొన్నాల లక్ష్మయ్య ఘనత అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జనగామ అధ్యక్షులు వేమళ్ల రాజనర్సింహరెడ్డి, అల్లం ప్రదీప్ రెడ్డి, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆప్షన్ లో సంఘం మాజీ వైస్ ప్రెసిడెంట్ కట్ట కృష్ణ, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజిద్, జిల్లా నాయకులు లోకుంట్ల ప్రవీణ్ జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, పొన్నాల యువసేన జనగామ పట్టణ అధ్యక్షుడు కందుల రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు సౌడ మహేష్, చింతకింది నరేష్, అజం అయ్యప్ప రాజు, పులిగిల్ల శివ, బెజడి హరీష్, ఆకుల లక్ష్మయ్య, వేముల మల్లేశ్, బండారు శ్రీనివాస్, దేవర సత్తయ్య, కసాని విజయ్ పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి**

**కరీంనగర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** నవ సమాజ స్థాపకుడు, భారత జాతి సంఘసంస్కర్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో తమ హక్కుల సాధనకు ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 283 వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పూలదండలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తరతరాలుగా అణచివేత, దోపిడీకి గురైన బంజారా గిరిజన సమాజాన్ని ఏకతాటిపైకి నడిపించి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చిన గొప్ప పోరాట యోధుడు అని కొనియాడారు. ఫిబ్రవరి 15 రాగానే దేశవ్యాపితంగా సేవాలాల్ ను స్మరించుకోవడం ఆనాదిగా వస్తుందని అన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్ మాట్లాడుతూ.... సేవాలాల్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గత అనేక సంవత్సరాలుగా గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం గత 8 సంవత్సరాల కాలంలో ఒక్క మేలు కూడా చేయలేదని ఆవేదన



వ్యక్తం చేశారు. పైగా గిరిజనుల సంస్కృతి, జీవన విధానం పై దాడి చేస్తూ వారి హక్కులను హరిస్తున్నదని అన్నారు. తెలంగాణలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడం దుర్మార్గమని అన్నారు. గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాష్ట్రంలో 6 శాతం నుండి 10 శాతానికి రిజర్వేషన్ పెంచడం కోసం కేంద్ర ప్రభుత్వం తో గట్టిగా పోట్లాడి సాధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్ పటేల్, జి. తిరుపతి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బోడ మోహన్ నాయక్, నగర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, గిరిజన నేతలు లక్ పతి నాయక్, శ్రీనివాస్ నాయక్ మహేందర్, రాజ్ కుమార్, వంశీకృష్ణ, సునీల్, లక్ష్మణ్, సంతోష్, సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన, దీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సమితి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశానుసారం 4 బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా హెడ్ ఆఫీస్ ముందు జరిగిన నిరసన దీక్షలో భారీ ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు. టీబీజీకే ఎస్ గౌరవ స్థానిక శాసనసభ్యులు వనమా



వెంకటేశ్వరరావు, టిబిజికెఎస్ అధి నాయకత్వంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.సోమిరెడ్డి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఆధ్వర్యంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న 4 బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణి ఉద్యోగులు భారీ సంఖ్యలో హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్షలోపాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో కొత్తగూడెం మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా కేంద్ర దిష్టిబొమ్మ దహనం చేశారు. మోడీ తీరును తెలంగాణ వాదులు అందరూ ఖండించాలని కోరారు. అలాగే సిఐటియు నాయకులు మందా నరసింహారావు నాయకులతో కలిసి నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలియజేశారు. సింగరేణిని రక్షించుకోవాలంటే ఒకరోజు నిరసన తో కాకుండా నాలుగు బ్లాకులు సాధించే వరకు కలసికట్టుగా పోరాడి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి సింగరేణిని కాపాడుకోవాల్సిన అవసరం సింగరేణియుల బాధ్యతని తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలియజేసిన వారిలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు, టిఆర్ఎస్ నాయకులు పూకంటి గోపాల్రావు, చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ దామోదరరావు, 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, టిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఎం.ఎ.రజాక్, మండే వీరనుమంతరావు, కొట్టి వెంకటేశ్వర్లు, తూము చౌదరి, మండల ప్రెసిడెంట్ ఉమర్, టీబీజీకేఎస్ నాయకులు జె.బి.మోహన్, సూరిబాబు, సుధాకర్ రెడ్డి, నిమ్మల రాజేశ్వర్రావు, వలస కుమార్, చిన్ని, కొత్తగూడెం ఏరియా, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎస్కే గౌస్, ఎండి.సత్తార్ పాష, చెరిపల్లి నాగరాజు, శనిగరపు కుమార్, కె. నటరాజ్, డి.శేఖర్ బాబు, సుద్దాల నరసింగం,మోహన్ రెడ్డి విప్లవరెడ్డి, జల్లి కిరణ్, వనచర్ల స్వామి, జాన్సన్ సుధాకర్, బాలేరు, నాయకులు వేజ్జాల శ్రీనివాస్, కొమురయ్య, ఈగ రమణ, కోళ్ల రమేష్, సదానందం, చిరంజీవి, కె.కుమార్, ఖాజా పాష, వినయ్ ప్రభాకర్, సుభాష్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జనగామ జడ్.పి.లో స్టాండింగ్ కమిటి సమావేశం

**జనగామ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్టాండింగ్ కమిటి సమావేశం జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. 1వ స్థాయి నుండి 7వ



స్థాయి సంఘం సమావేశాలను నిర్వహించారు. డి.ఆర్.డి.ఎ, డిపిఓ, విద్యుత్, సివిల్ సప్లైస్, మైనింగ్, పరిశ్రమలు, ఉపాధి కల్పన, ఆర్.డబ్ల్యు.ఎస్, పంచాయితీరాజ్, కో-ఆపరేషన్, విద్య, వైద్యం, క్రీడలు, చేనేత, జౌళి, ఎక్సైజ్, శాఖల పరిధిలో జిల్లాలో జరుగుతున్న పనుల గురించి అధికారులతో చర్చించారు. జిల్లా ప్రజాపరిషత్ ద్వారా అందిన నిధులు, వాటి వినియోగం, గ్రామాలలో చేపట్టిన పనుల పై అధికారులను జెడ్పి చైర్మన్ అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, కరోనా విపత్కర సమయంలో సైతం గ్రామాలకు ప్రతి మాసం నిధులను సకాలంలో విడుదల చేస్తుందని, సదరు నిధులు సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి త్వరితగితన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్.పి, సి.ఇ.ఒ విజయలక్ష్మి, డిప్యూటీ సి.ఇ.ఒ. వసంత, జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, లింగాల ఘన్‌పూర్ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, తరిగొప్పుల జడ్పిటిసి పద్మజా రెడ్డి, కొడకండ్ల జడ్పిటిసి సత్తెమ్మ, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మదర్, గౌస్ జిల్లా అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో, తహశీల్దార్ మాహేశ్వర్ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 283వ జయంతి వేడుకలు సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహేశ్వర్ మాట్లాడుతూ దోపిడీ అణిచివేతకు గురైన బంజారా గిరిజన సమాజాన్ని ఏకతాటిపై నడిపించి తమ




హక్కుల సాధన కోసం పోరాడాలి అని పిలుపునిచ్చిన గొప్ప పోరాటయోధుడు అని వారి సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ మాహేశ్వర్, డిప్యూటీ తహసీల్దార్ పద్మ, ఆర్.ఐ. భూమేశ్, జూనియర్ అసిస్టెంట్ శంశోద్దీన్, టైపిస్టు ప్రవీణ్, విఆర్ఏ లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి కెసిఆర్ మూడు రోజుల జన్మదిన వేడుకలలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశాల మేరకు జనగామ రైల్వే స్టేషన్ వద్ద అన్నదానం. పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు మారబోయిన పాండు యాదవ్, నీలం యాదగిరి, ఎండి సమద్, జూకంటి శ్రీశైలం, పేర్ని స్వరూప, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, ఫౌండేషన్ టీం సభ్యులు గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, లఖన్ సింగ్, బింగి నరసింహులు.

## పొన్నాల పుట్టినరోజు, వృద్దాశ్రమంలో పండ్ల పంపిణీ

**తరిగొప్పుల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువెరు సంపత్ ఆధ్వర్యంలో మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో కేకు కట్ చేసి తరువాత వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఏడెల్లి శ్రావణ్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నాగపూర్ పద్మ, రాధిక, లక్ష్మి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సనాది పోచయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తామస్, గాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల కొమురయ్య, వార్డ్ మెంబర్ మామిడాల రాజశేఖర్, లక్ష్మి నారాయణ గుప్తా, దయాకర్, చారి తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ ద్వారా సమ్మక్క సారలమ్మ జాతర ప్రసాదం

**జనగామ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమ్మక్క సారలమ్మ జాతర ప్రసాదంను మీ సేవ ద్వారా అందించేలా ఏర్పాట్లు చేసిందని ఈ-సేవా జిల్లా మేనేజర్ దుర్గారావు తెలిపారు. భక్తులు తమ సమీపంలోని మీ సేవా కేంద్రంలో 225 రూపాయలు చెల్లిస్తే, కొరియర్ ద్వారా నేరుగా ఇంటికే సమ్మక్క సారలమ్మ జాతర ప్రసాదం పంపించడం జరుగుతుందన్నారు. భక్తులు చెల్లించే 225 రూపాయలలో ప్రసాదం ధర 190 రూపాయలు కాగా, సేవా రుసుము కింద 35 రూపాయలు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని అన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సరళీకృత పన్నుల విధానంపై చర్చించాలి

దేశంలో ఇప్పుడు రాజకీయాలు వేడెక్కాయి. ప్రాంతీయ పార్టీలన్నీ జట్టుకట్టు మోడీ మీద యుద్ధం ప్రకటించాయి. కెసిఆర్ రాజ్యాంగ సవరణతో పాటు, మోడీ పాలనపైనా యుద్ధం ప్రకటించారు. నిజంగానే ప్రాంతీయ పార్టీలు ముందు తాము పాలిస్తున్న రాష్ట్రాల్లో ప్రజలు ఏ మేరకు సంతృప్తికరంగా ఉన్నారో బేరీజు వేసుకోవాలి. ఎన్నికల్లో గెలవడం ప్రజామోదం కాదని గుర్తించాలి. ఎన్నికల్లో గెలవడానికి నానాగడ్డి కరిచిన సంగతి ప్రజలకు తెలుసు. అలాగే తమకు ప్రజామోదం ఉందని అనుకుంటున్నట్లే మోడీ కూడా తమకు ప్రజామోదం ఉందని..అందుకే తాము చేస్తున్న పనులన్నీ ప్రజల కోసమే అని భావిస్తున్నారు. ఈ రకమైన వాదన ప్రాంతీయ పార్టీలకు గానీ, మోడీకి గాని మంచిది కాదు. ఈ ఎనిమిదేళ్ల కాలాన్ని తీసుకుంటే దేశంలో ప్రజల ఆర్థికస్థితిగతులు దారుణంగా దెబ్బతిన్నాయి. రూపాయి విలువ దారుణంగా పడిపోయింది. పన్నులు భారం మోయలేనిదిగా మారింది. నోట్ల రద్దు మొదలు,జిఎస్టీ వరకు వేస్తున్న పన్నులన్నీ ప్రజలు పీల్చిపిప్పి చేసేలా ఉన్నాయి. ఓ వైపు కేంద్రం వేస్తున్న పన్నులు..మరోవైపు రాష్ట్రాలు వేస్తున్న పన్నులు తడిసి మోపెడుగా మారాయి. ప్రజల నడ్డి విరిచేలా తయారయ్యాయి. ఈ పరిస్థితులు మారాలి. పన్నులు ఏదైనా పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రజలపైనే పడుతాయని గుర్తించాలి. భారత్‌లో మొదటి నుంచీ పన్ను వ్యవస్థ సమర్థంగా లేదనే చెప్పాలి. పన్నులు వసూలు చేయడం ..ఓట్ల కోసం పథకాలు పెట్టడం అన్న పద్దతి పోవాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అమలువుతున్న వివిధ రకాల పథకాలు..డబ్బుల పందేరం చూస్తుంటే చేతికి ఎముకలు లేనంతగా సాగుతున్నాయి. ఇవన్నీ కూడా పాలకుల అబ్బసొత్తు కాదు. ప్రజలకు జవాబు దారీగా ఉండాల్సిన పాలకులు ఇబ్బడిముబ్బడిగా చేస్తున్న ఖర్చులకు ఎవరు బాధ్యులన్నది ముందుగా చర్చ చేయాలి. గుణాత్మక రాజకీయం అంటున్న కెసిఆర్ వీటిపైనా చర్చించాలి. భారతదేశం పేదల సమాహారం అని గుర్తించలేక కాదు.. పేదల పేరు చెప్పి వారిని మరింత పేదలుగా మారుస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా పన్నుల చెల్లింపులను పెంచడమే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. విపరీతం గా పన్నులు బాదుడు కారణంగా ప్రజలు పన్నులు ఎగ్గొట్టే అవకాశాలు వెతుకుతారు. ఇలాంటి పరిస్థితి ఎందుకన్నది చర్చించాలి. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. ప్రభుత్వ విధానాలు పారదర్శకంగా లేవు. ప్రజలు ఓ పూటతిని ఓ పూట పస్తులుండి కూడబెట్టుకోవడం అలవాటు. చిన్నమొత్తాల పొదుపుతో సంసారాలు లాగిస్తుంటారు. పిల్లల చదువులు, పెళ్లిళ్లు కూడా భారంగా మారిన దశలో ప్రతిదానికీ పన్ను కట్టాలన్న దురాలోచన ప్రభుత్వాలకు అవసరమా అన్నది ఆలోచించాలి. సమాంతర ఆర్థిక వ్యవస్థను సవాలు చేసే ప్రయత్నాలు సరికాదు. పారదర్శక విధానాలు ఉంటే..బ్యాంకులు ప్రజల కోసమే ఉంటే..ప్రజలకు చిట్టీలు వేయడం,కూడబెట్టుకోవడం అన్నది ఉండదు. నేరుగా బ్యాంకుల్లోనే డబ్బును దాచుకుంటారు. తామే ప్రజలను పట్టించుకోవడం లేదని పాలకులు గుర్తించడం లేదు. డబ్బు బ్యాంకులో పడిన ప్రతిపైసా నల్లధనంగా పరిగణించే విధానం పోవాలి. జిఎస్టీ స్లాబులు చూస్తుంటే కేవలం అహంకార ధోరణిని మోడీ సర్కార్ కొనసాగిస్తోందని రుజువు అవుతోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో మోడీ ప్రభుత్వంతీసుకుని వచ్చిన జిఎస్టీతో ఎన్ని అగచాట్లు పడుతున్నారో ఎన్నడైనా చర్చించారా...? మోడీ చేపట్టిన పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి అమలు వంటి చర్యల నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థ మాంద్య పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ఈ పరిస్థితుల్లో ప్రధాని నరేంద్రమోడీపై కూడా అటు సొంతపార్టీలోనూ, బయటా తీవ్ర వ్యతిరేకత పెరుగుతోంది. మొన్నటికి మొన్న చేనేతపై జిఎస్టీ పెంచాలని చూశారు. ముఖ్యంగా ఆర్థిక మందగమనం, ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగులుగా మారుతున్న యువత, పంటలకు గిట్టుబాటు ధర లభించని రైతన్నల ఆగ్రహం వంటి వాటితో ప్రధాని మోడీ తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. సొంత పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు ప్రధానిపై గతంలో విమర్శనాస్త్రాలు సంధించారు. అయినా ఇవేవీ పట్టించుకునే స్థితిలో మోడీ లేడు. ఆయనప్రయోజనాలు వేరుగా ఉన్నాయి కనుకనే ప్రజలకోణంలో కరెక్ట్ అని చెప్పడం అలవాటు చేసుకున్నాడు. చాయ్ అమ్ముకునే స్టేజి నుంచి వచ్చిన వాడికి ప్రజల ఆకలిబాధలు తెలియాలి. కానీ మోడీకి అవేవీ తెలవనడానికి ప్రస్తుత పాలనే నిదర్శనం. అందుకే జిఎస్టీని మరింతగా విస్తరించి సామాన్యుల నడ్డి విరిచేందుకు కొరడా ఝుళిపిస్తున్నారు. దీని ప్రభావంతో ప్రజలకు చుక్కలు చూపించిన మోడీ సర్కార్ రియల్ రంగంపైనా తన దృష్టిని సారించి వడ్డింపులను పెంచేసింది. నోట్ల రద్దుతో బ్యాంకుల్లో వడ్డీలు తగ్గుతాయని, గృహరుణాలు చౌకగా మారుతాయని చేసిన ప్రచారం ఉత్తిదే అని తేలిపోయింది. రియల్ రంగంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు చూస్తుంటే సామాన్యులు, పేదమధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే స్థితి లేదు. నిజానికి ఈ రంగంలో అధ్యయనం చేసి ప్రజలు తమంత తాముగా ఇల్లు కొనుక్కు నేలా చేస్తే ప్రజలు హర్షించేవారు. కానీ అలా జరగడం లేదు. ఉద్యోగం చేస్తున్న వారు బ్యాంక్‌కు వెళ్లి రుణం తీసుకుని ఇల్లు కొంటే 30 ఏళ్లయినా రుణం తీరని రోజులివి. అలాగే సవాలక్ష సమస్యలు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు తడిసి మోపెడు అవుతున్నాయి. పేద మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను మోడీ ప్రభుత్వంతో పాటు, రాజ్యాంగ సవరణలు అంటున్న కెసిఆర్ కూడా కూల్చేశారు. పన్నుల ఎగవేత అత్యధికంగా ఉండే రంగం రియల్ ఎస్టేటేనని ,అక్కడే నగదు లావాదేవీలు ఎక్కువగా ఉంటాయని పాలకుల భావన. కానీ పారదర్శక విధానాలు ఉంటే ఏ ఒక్కరూ పన్నులు ఎగవేయరని గుర్తించడం లేదు. పన్నులు ఎక్కడ వేసినా వాటి మంట ప్రజలకే తగులుతుందని పాలకులు గుర్తించాలి. నిజంగా గృహనిర్మాణం పారదర్శకంగా సాగక పోవడానికి కేంద్ర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. దీనిపై అధ్యయనం చేయకుండా ఎక్కడ నుంచి ఎలా పన్నులు రాబట్టాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా కనిపిస్తోంది. భూమి, ఇతర స్థిరాస్తులపై ఎలాంటి జీఎస్టీ ఉండదని మొదట్లో తెలిపి తరవాత ఇల్లు కొనేవారికి దానిని ఓ భారంగా మార్చారు. పెద్దనోట్ల రద్దు మౌలిక సంస్కరణ అన్న మోడీ ఇప్పటి వరకు జరిగిన నష్టాలను పరిగణించడం లేదు. కనీసంగా పునరాలో చన చేయడం లేదు. ఆయా రాష్ట్రాలు కోరుతున్నా పరిశీలన చేయడం లేదు. నోట్ల రద్దుతో డిజిటల్ లావాదేవీలు పెరిగాయని చెప్పు కోవడమే తప్ప అందుకు సామాన్యులు పడుతున్న కష్టాలను గుర్తించడం లేదు. నగదు లభ్యత శాతం తగ్గిందని, తాత్కాలిక సవాళ్లు ఉండొచ్చని అంటున్న మోడీ శాశ్వత సవాళ్లపై చర్చించడం లేదు. నోట్లరద్దుతో పెరిగిన ఆర్థిక గందర గోళం, జిఎస్‌టి విధింపుతో వస్తు, సేవల రంగాలలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ మహా మాంద్యం వైపు అడుగులు వేస్తోందని ఆందోళన వ్యక్తం అవుతున్నా పట్టించుకోకుండా గుడ్డిగా పాలన చేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ వాతలు పెట్టవచ్చో అని శోధిస్తున్నారు. వ్యవసాయ ఖర్చులు పెరిగి, ఆదాయం తగ్గుతుండటంతో నిరాశ, నిస్పృహ లకు గురవుతున్న రైతన్నలు వీధుల్లోకెక్కుతున్నారు.. ఇప్పటికే ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతకు తోడు ప్రతిపక్షాలు కూడా మోడీ ప్రభుత్వ నిరంకుశ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరుబాట పట్టారు. ఈ క్రమంలో దేశీయంగా పన్నులు విధానాం సమీక్షించాలి. ప్రజలను దొంగలుగా చూపి పన్నులు ముక్కు పిండి వసూలు చేసే విధానాలు పోవాలి. దీనిపై ప్రాంతీయ పార్టీలు తొలుత చర్చించాలి. ప్రజల్లోకి తీసుకుని పోవాలి. అప్పుడే ప్రజలు తము పడుతున్న బాధలేంటో చెబుతారు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# చిన్నారి సుగుణం

అదొక అందమైన, ఖరీదైన ఫంక్షన్ హాలు. అంతకంటే అందమైన, అంతకన్నా ఖరీదైన మనుషులతో అది కళకళలాడుతోంది.అక్కడి వాతావరణమంతా ఆనందంగా, అహ్లాదకరంగా, కోలాహలంగాఉంది. ఏదో వేడుక జరుగుతోందక్కడ. ఒక సంపన్న కుటుంబం తమ గారాలపట్టి చిన్నారి శాలిని కి జరుపుకుంటున్న ఓణీల వేడుక.

ఖరీదైన కార్లు ఫంక్షన్ హాల్ పార్కింగ్ లో బారులు తీరుతున్నాయి. వాటిల్లోంచి ఖరీదైన మనుషులు దిగుతున్నారు. నిర్వాహకులు వారిని ఎంతో ప్రేమతో, గౌరవంతో, వినయంగా స్వాగతం పలికి ఆహ్వానిస్తున్నారు. ఒకవైపు వేదిక. మరోవైపు భోజనశాల. చుట్టూ అద్భుతమైన అందమైన అలంకరణ. కళ్ళు మిరుమిట్లు గొలిపే లైటింగ్ . రుచికరమైన రకరకాల వంటకాలు. అల్పాహారాలు, డ్రింకులు, జ్యూసులు, ఫ్రూట్స్, స్వీట్స్.. బ్రహ్మాండమైన విందుభోజనం. అక్కడ దేనికీ లోటులేదు. తిన్నవాళ్ళకు



తిన్నంత. అతిథులంతా భోజనానాకి కూర్చున్నారు. తినేది కొంతయితే వదిలేసేది, పారేసేది ఇంకెంతో..

ఇదంతా అక్కడికి కొద్దిదూరంలో ఎముకల గూడులా ముడుచుకొని కూర్చున్న ఓ యాచక వృద్ధురాలు గమనిస్తోంది. రెండు రోజులనుండి తినడానికి సరిగా ఏమీదొరక్క ఆకలితో కడుపు నకనకలాడుతోంది. ఒకరిద్దరు తినేదాంట్లో మిగిలిన ఎంగిలి తనకు పెట్టినా సరిపోతుంది. మంచి విందుభోజనం. పాపం ముసలి మనసు ఈరోజు తన కడుపు నిండినట్లేనని ఆశపడింది. చిన్నగా అడుగులో అడుగు వేసుకుంటూ, శక్తినంతా కూడదీసుకొని భోజనశాల ముఖద్వారం వద్దకు చేరుకుంది.

కాని నిర్వాహకులు ముసలమ్మను అడ్డుకున్నారు. అయ్యా.. ఆకలవుతోంది ఒక్కముద్ద అన్నం పెట్టమని వేడుకుంది ఆవృద్ధురాలు. కాని వారు ఏమాత్రం కనికరం చూపకుండా నిర్దాక్షిణ్యంగా గెంటివేశారు. వేదిక పైనుండి తన టీచర్ కోసం ఎదురు చూస్తున్న కథానాయకి శాలిని ఇది గమనించింది. వృద్ధురాలిపై ఆమెకు జాలి కలిగింది. శాలిని పట్టణంలోని కారుణ్య విద్యాలయంలో ఆరవ తరగతి చదువుతోంది. ఆస్కూల్ టీచర్' హిబా ' అంటే ఆమెకు చాలా ఇష్టం.

ఆమె ప్రభావం శాలినిపై ఎంతైనా ఉంది. ఎందుకంటే ' హిబా టీచర్ ' విద్యార్థులకు తరగతి పాఠాలతో పాటు ఎన్నోనీతి కథలు చెప్పేది. జీవన విలువలు నేర్పేది. అవన్నీ ఆచిన్నారి మనసులో ముద్రించుకు పోయాయి. దాంతో తను అందుకుంటున్న అభినందనలను కాసేపు పక్కకు పెట్టి వేదిక దిగింది. అకస్మాత్తుగా అమ్మాయి వేదిక దిగడాన్ని గమనించిన తల్లిదండ్రులు, బంధువులు కంగారు పడ్డారు. కాని ఆచిన్నారి వారికి నచ్చజెప్పి, నేరుగా వృద్ధురాలి దగ్గరకు వెళ్ళింది. ఆప్యాయంగా ఆమె చేయిపట్టుకొని భోజనశాలకు తీసుకెళ్ళింది. తన పక్కన కూర్చోబెట్టుకుని తృప్తిగా భోజనం చేయించింది. చేయి పట్టుకొని నేరుగా వేదిక వద్దకు తీసుకెళ్ళి కొన్ని కానుకలు, వస్త్రాలు, కొంతనగదు ఇచ్చింది. ఇదంతా గమనిస్తున్న నిర్వాహక పెద్దలంతా సిగ్గుతో తలదించుకున్నారు. అనవసర ఆర్భాటాలకు వేలకు వేలు, లక్షలకు లక్షలు దుబారా చేస్తున్న మనం సమాజంలోని నిస్సహాయులకోసం , అన్నార్తులు, అభాగ్యుల కోసం ఏంచేస్తున్నామన్న అపరాధభావం వారిలో కలిగింది. ఇంత చిన్న వయసులోనే ఇంతటి సుగుణాలను పుణికి పుచ్చుకున్న చిన్నారి శాలినీని, దానికి కారణమైన హిబా టీచర్ ను అందరూ మనస్ఫూర్తిగా అభినందించారు.

– యండి. ఉస్మాన్ ఖాన్
సీనియర్ జర్నలిస్ట్

# దేశంలో మ్యూజియంల రీ ఇమేజింగ్

## వారసత్వ సంపదను కాపాడుకునే ప్రయత్నం

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి15: భారతదేశంలోని మ్యూజియంలను రీఇమేజింగ్ చేయడంపై కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ సమావేశం ఏర్పాటు చేసింది. ఈ గ్లోబల్ సమ్మిట్ ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఆజాది కా అమ్రిత్




మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహించారు. రెండు రోజులపాటు ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్ ద్వారా జరగనున్న ఈ సమ్మిట్ లో ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, ఇటలీ, సింగపూర్, యూ.ఏ.ఈ., యూ.కే., అమెరికా, భారత్ వంటి ఎనిమిది దేశాలకు చెందిన మూడువేల మంది డెలిగేట్స్ పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నిజాం నగలు తెలంగాణకి తీసుకురాడానికి కృషి చేస్తామన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సెక్యూరిటితో కూడిన ఒక భవనం ఏర్పాటు చేస్తే మేము ముందుకొస్తామన్నారు. హైదరాబాద్ లో సైన్స్ సిటీ ఏర్పాటు చేయడానికి కేంద్రం ముందుకొచ్చిందని మంత్రి తెలిపారు. దీనికి 25 ఎకరాలు ల్యాండ్ అవసరం ఉందన్నారు. ల్యాండ్ కేటాయించాలని సీఎం కేసీఆర్ కి లేఖ రాశామన్నారు. ఆ లేఖకు ఇంకా రిప్లై రాలేదన్నారు. తెలంగాణలో కొమరం భీమ్, ఆంధ్రప్రదేశ్‌లో అల్లూరి సీతారామరాజు పేరుతో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయబోతు న్నామని కిషన్ రెడ్డి తెలిపారు. కొమరం భీమ్ కోసం 18 కోట్లు, అల్లూరి సీతారామరాజు కోసం 35 కోట్ల రూపాయల్ని కేటాయించామన్నారు. భారతదేశం మానవ నాగరికత ప్రారంభమైనప్పటి నుండి గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన భూమి అన్నారు కిషన్ రెడ్డి. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ను జరుపుకుంటున్న తరుణంలో, మన సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడం, శాశ్వతంగా కొనసాగించడం పట్ల కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. భారతదేశంలోని 1000కి పైగా మ్యూజియంలు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడంలో భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. గత ఏడేళ్లుగా కొత్త మ్యూజియంలను నిర్మించడంపై దృష్టి సారిస్తున్నామన్నారు. ఇప్పటికే ఉన్న మ్యూజియంలను కొత్త తరానికి అనువుగా ఉండేలా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పేరుతో 10నూతన మ్యూజియంలను ఏర్పాటు చేయబోతున్నామని కేంద్రమంత్రి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నంలో మ్యూజియంలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# మాఘ పూర్ణిమ స్నానం.... అశ్వమేధ యాగ సమానం

## ఫిబ్రవరి 16... మాఘ పూర్ణిమ

మాఘ పూర్ణిమను "మహామాఘి" అంటారు. చంద్రుడు కాంతి నిస్తంద్రుడై ప్రకాశించే దినాలు ఏడాదికి పన్నెండు ఉంటాయి. మఘ నక్షత్రంలో చంద్రుడు పద హారు కళలతో ప్రకాశించే దినమే మాఘ పౌర్ణమి. దీనిని మహామాఘి అని అంటారు.

పార్వతీ దేవి ఈదినముననే ప్రాదుర్భవించినదని పురాణా ధారం. దక్షప్రజాపతికి దక్షిణావర్తపు శంఖాకారపు పద్మ ఆకారాన్ని ధరించిన సతీదేవి హస్తస్పర్శతో కన్యగా మారిన రోజే మాఘ పౌర్ణమి. కావేరీ ఉత్తరాన స్వామి మలపై వెలసిన సుబ్రహ్మణ్య స్వామి, తెలియని విషయాన్ని విద్యా వేత్తయైన తన తండ్రికి చెప్పిన దినమైనందున అక్కడ ఈరోజు ఉత్సవం జరుగుతుంది. మాహామాఘి నాడే జగద్గురువు ఆదిశంకరులు పంచాయతన పూజావిధిని ప్రారంభించారంటారు. మహా మాఘి అనబడే ఈ పర్వం పేరిటనే కుంభకోణంలో దాదాపు ఇరవై ఎకరాల వైశాల్యం కలిగిన ఒక కోనేరు ఉంది. తంజావూరు తెలుగు నాయక రాజులు ఆ కోనేటి చుట్టూ రాతి పావంచాలు, గట్టు చుట్టూ నలువైపులా పదహారు దేవళాలు కట్టించారు. అందులో విశ్వనాథ దేవాలయం ఒకటి. అది కోనేరు ఉత్తరాన ఉంది. ఆ ఆలయంలో శిలలపై గల శిల్ప, చిత్రాకృతులు ఉండగా, మాఘ పూర్ణిమ నాడు నవ నదులకు గొప్ప అర్చన జరు గుతుంది.

మాఘపూర్ణిమ నాడు... కుంభకోణం లోని కోనేరులో గంగ, యమున, గోదావరి, సరస్వతి, నర్మద, కావేరి, కృష్ణ కుమారి, పయోషిణి అనే నవ నదులు ప్రవేశిస్తాయని, అందుకే పౌర్ణిమ నాడు సదరు కోనేట్లో తైర్థికులు స్నానాలాచరించడం పరిపాటి. మఘ నక్షత్రాధిపతియైన బృహ స్పతిని ఈనాడు పూజించాలని చెపుతారు. మాఘ పౌర్ణమి ద్వాపర యుగాది యని కొన్ని గ్రంథాలు చెపుతున్నాయి. ఈ పర్వదినం నాడు అరుణోదయ స్నానం, తిలపాత్ర కంచుక కంబళాది దానాలు చేయాలని, తిల హెూమం, తిల దానం, తిలభక్షణం చేయాలని శాస్త్ర వచనం. మాఘ పూర్ణిమ స్నానం చాలా గొప్పది.

నది దగ్గరలో లేని వారు కనీసం చెరువులో గానీ, కొలనులోగానీ, లేక బావి దగ్గర గానీ స్నానం ఆచరించాలి. మాఘ స్నానం ప్రవాహ జలంలో చేస్తే అధిక ఫలితం. స్నానానంతరం సమస్త జీవరాశికి ఆధారమైన సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించాలి. వైష్ణవ, శివా లయానికి గానీ వెళ్లి దర్శనం చేసు కోవాలి. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించడమే కాకుండా శక్తిమేరకు దాన ధర్మాలు చేయాలి. ఈ రోజున గొడుగు, నువ్వులు దానం చేస్తే విశేష ఫలం లభిస్తుంది. దీని వల్ల జన్మజన్మలుగా వెంటాడుతోన్న పాపాలు, దోషాలు నశించి, అశ్వ మేధ యాగం చేసినంత ఫలితం దక్కుతుందని సాక్షాత్తు శ్రీ కృష్ణుడే ధర్మరాజులు వివరించినట్లు పురా ణ కథనం. మాఘ పౌర్ణమి రోజున చేసే స్నానం, పూజలు, దానాలు వల్ల వ్యాధులు, చికాకుల నుంచి విముక్తి కలుగుతుంది. ఆ పుణ్య ఫలాల విశేషం కారణంగా ఉన్నత జీవితం లభిస్తుంది. మరణం అనం తరం కోరుకునే శాశ్వత స్వర్గలోక ప్రాప్తి కలుగుతుంది. "గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి, నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధింకురు" అనే శ్లోకం పఠిస్తూ స్నానం ఆచరించాలి.

అన్ని పౌర్ణమిలో కెల్లా మాఘ పౌర్ణమి చాలా విశిష్టమైనది. మాఘ మాసంలో వచ్చే మరో పుణ్యదినం మాఘ పౌర్ణమి. దీనినే మహామాఘి అని కూడా అంటారు. పౌర్ణమినాడు చంద్రుడు మఖ నక్షత్రంతో ఉంటా డు. మాఘమాసంలో దేవతలు తమ సర్వ శక్తులు, తేజస్సులను నీటిలో ఉంచుతారు. అందువల్ల మాఘ స్నానం చాలా గొప్పది. అందులో పౌర్ణమి నాడు చేసే నదీస్నానాలు మరి విశిష్టమైనవి. నది దగ్గరలో లేని వారు చెరువులో గానీ, కొలనులోగానీ, లేక



బావి దగ్గర గానీ స్నానం ఆచరించాలి. మాఘ స్నానం ప్రవాహ జలంలో పౌర్ణమినాడు చేస్తే అధిక ఫలితం ఉంటుందని శాస్త్ర వచనం.

"ప్రాతర్మాఘే బహిః స్నాన క్రతు కోటి ఫలప్రదంబీ
సర్వ పాప హరం నృణాం సర్వపుణ్య ఫలప్రదమ్"

మాఘస్నాన సమయంలో నీటిలో మునిగి పై శ్లోకాన్ని చదివి, సూర్య నికి నమస్కరిస్తారు. మాఘమాసం లో స్నానవిధి అంతా నిర్దిష్టమైన సంకల్పాన్ని అనుసరించి ఉంటుంది. నదిలో మూడు మున కలు వేసి ఆదిత్యుడికి అర్ఘ్యమిస్తే ఆ స్నానానికి విశిష్టమైన ఫలితముం టుంది. ఉదయవేళలో చల్లదనం, మంచు కూడా నీటిలో ఉండే అవకాశం ఉన్న మాసం మాఘ మాసం. మాఘమాసంలో ఇరవై తొమ్మిది రోజులూ నదీస్నానం చేయాలి. పూర్ణిమనాడు సముద్ర స్నానం చేయాలి. ఇది సంప్రదా యం. స్నానాంతరం సూర్య భగవా నుడికి అర్ఘ్యం సమర్పించాలి. ఏదైనా ఆలయానికి వెళ్లి దర్శనం చేసుకోవాలి. పూజలు చేయడమ కాకుండా శక్తి మేరకు దానధర్మాలు చేయాలి. ఈ రోజున గొడుగు, నువ్వులు దానం చేస్తే విశేష ఫలితం లభిస్తుంది. జన్మ జన్మలుగా వెంటాడుతోన్న పాపాలు, దోషాలు తొలగిపోయి, అశ్వమేధ యాగం చేసినంత ఫలితం దక్కుతుందని శ్రీకృష్ణుడు ధర్మరాజుతో చెప్పినట్టు పురాణ కథనం.

మాఘ పౌర్ణమి రోజున చేసే స్నానం, పూజలు, దానాల వలన వ్యాధులు, చికాకులు తొలగిపోతాయి. ఉన్నత మైన జీవితం లభిస్తుంది. మరణం తర్వాత స్వర్గలోక ప్రాప్తి కలుగు తుంది. పవిత్ర సంగమం వద్ద మాఘ శుద్ధ పౌర్ణమి నాడు సింధూ స్నానాలు ఆచరిస్తే సర్వ శుభాలు కలుగుతాయి. ముఖ్యంగా ఈ రోజున కృష్ణానది సముద్రంలో కలిసేచోట హంసల దీవిలో స్నానాలకు వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఏటా ఆ రోజున రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు వచ్చి ఇక్కడ పుణ్య స్నానాలు ఆచరిస్తారు. దీంతో హంసల దీవిలోని సాగర తీరమంతా భక్తజన సంద్రంగా మారుతుంది.

మాఘపూర్ణిమ నాడు నదీస్నానం గానీ, సముద్రస్నానం గానీ చేస్తే మాఘ మాసమంతా పవిత్ర స్నానాలు చేసిన ఫలితం వస్తుందని పండితులు చెబుతారు. సంవత్సరం లో వచ్చే అన్ని పూర్ణిమలలోనూ మాఘ పూర్ణిమ అత్యంత విశేషమైనది. ఈ మహామాఘి శివ, కేశవులిద్దరికీ ప్రీతికరమైనది. అందుకే ఈ మాఘ పూర్ణిమ నాడు తప్పకుండా స్నానాలాచరించి శివ కేశవుల అనుగ్రహం పొందాలి. నదులన్నీ సముద్రంలోనే కలుస్తాయి. కనుక సముద్రస్నానం చేస్తే సకల నదులలోనూ స్నానం చేసిన పుణ్యఫలం కలుగుతుంది. సాగర స్నానాలు చేసినవారికి సముద్రుడు సంపూర్ణ ఆరోగ్యం కలుగజేస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి. సూర్యోదయానికి ముందే స్నానాలు ముగించాలి. బ్రాహ్మీ ముహూర్తమూ స్నానానాలు అచరించడానికి అనుకూల సమయమని నిర్ణయించారు. స్నానం తరువాత ఇష్టదేవతలతో పాటు, మాఘ మాసానికి అదిదేవత అయిన బృహస్పతిని ఆరాధించాలి. ఈరోజు సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించడం మంచి చేస్తుంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## నల్లగొండలో కేసీఆర్ బర్త్‌డే వేడుకలు

### లెప్రసీ సెంటర్‌లో రోగులకు అన్నదానం

నల్లగొండ,ఫిబ్రవరి15: సీఎం కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలు జిల్లాలో ఘనంగా ప్రారంభమ య్యాయి. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా నల్లగొండలో మంగళవారం గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేసీఆర్ బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండలో పట్టణంలోని దేవరకొండ రోడ్ లోని లెప్రసీ హెల్త్ సెంటర్‌లో గల దాదాపు 400 మంది లెప్రసి రోగులకి, అనాథ వృద్ధులకి, స్కూల్ విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యకమాన్ని జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు బర్త్ కేక్ ను కట్ చేసి, స్వీట్లు కూడా పంచి పెట్టారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం పట్ల నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాం రెడ్డి, కనగల్ జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుంటకండ్ల దామోదర రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నూతల వెంకట్ రెడ్డి, లెప్రసీ హెల్త్ సెంటర్ డైరెక్టర్ అంబిక, కమ్యూనిటీ సుపీరియర్ సిసిలి, మాజీ జడ్పీటీసీ పసల శౌరయ్య, మాజీ కౌన్సిలర్ దుబ్బా అశోక్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నియంతృత్వానికి పరాకాష్ట

మొదటిపేజీ తరువాయి..

తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. హుజురాబాద్‌లో నన్ను ఓడిస్తారా అని అహంకారపూరితంగా కేసీఆర్ వ్యవహ రిస్తున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ కుటుంబానికి ఉద్యమకారులతో సహా అందరూ బానిసలు గానే ఉండాలి తప్ప.. ఎదురు మాట్లాడకూడదన్న ధోరణిలో ఉన్నారని ఆయన మండిపడ్డారు. సీఎంగా కేసీఆర్ తీరు దిగజారుడుగా దివాళాతనంగా ఉందని ఆయన అన్నారు. అబద్దాలు మాట్లాడడం, భయపెట్టడం, రాజ్యాంగానికి విరుద్ధంగా హింసను ప్రేరేపిస్తున్నారు.. అధికార దుర్వినియోగానికి ఇది అద్దం పడుతోందని ఆయన ఆరోపించారు. మంగళవారం నాడాయన మిడడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ మాట్లాడినట్టు పాకిస్తాన్ కూడా మాట్లాడలేదని, బీజేపీకి, కేంద్రానికి శత్రువులు ఎవరు లేరు.. కేవలం ప్రత్యర్థులు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ మాత్రం శత్రువేనని ఆయన అన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్‌ను ప్రశ్నించడం ద్వారా ఆర్మీని అవమానించారని మండిపడ్డారు.

సిఎం కేసీఆర్ వ్యవహార శైలి తెలంగాణ సమాజం అసహ్యించుకునేలా ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఇంత దిగజారుతాడా.. అని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి పదవి స్థాయిని తగ్గించే విధంగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారన్నారు. తనను ప్రశ్నించే వాళ్లు ఉండకూడదని కేసీఆర్ భావిస్తున్నారన్నారు. హుజురాబాద్ ఫలితాలతో కేసీఆర్‌కు భయం పట్టుకుందన్నారు. ఎవరు వ్యతిరేకించినా కేసీఆర్ సహించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలేనని అన్నారు. మోడీని అవమానించేలా కేసీఆర్ మాటలు ఉన్నాయన్నారు. కేసీఆర్ దిగజారి మాట్లాడుతున్నా రన్నారు. టీఆర్ఎస్,కేసీఆర్ వాడే భాషలో తాము మాట్లాడలేమన్నారు. సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా కేసీఆర్ మాటలున్నాయన్నారు.. నిజాం పరిపాలనలా రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటు న్నాడన్నారు. గత ఏడున్నర సంవత్సరాలుగా మోడీ ఏం చేయలేదని కేసీఆర్ అన్నారని... మోడీ ఏం చేశారో తాము చర్చకు సిద్ధమన్నారు. అమరవీరుల స్థూపం దగ్గర మీడియా ముందు కేసీఆర్‌తో చర్చించేందకు సిద్ధంగా ఉన్నామన్నారు. కానీ ప్రజలు మాట్లాడే భాషతోనే చర్చకు సిద్ధమన్నారు. మా పార్టీకి దేశమే ముఖ్యం..వ్యక్తులు కానీ కుటుంబాలు కానీ ముఖ్యం కాదన్నారు. టీఆర్ఎస్‌కు కుటుంబం, అధికారం ముఖ్యం అని అన్నారు. బీజేపీని తరిమికొట్టే శక్తి ఈ భూ ప్రపంచంలోనే ఎవరికీ లేదన్నారు. తెలంగాణ నిర్ణయాలన్నీ కేసీఆర్ డైనింగ్ టేబుల్‌పై జరుగుతాయి కానీ కేబినెట్‌లో కాదన్నారు. సర్జికల్ స్ట్రైక్స్ పై కేసీఆర్ సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. పాకిస్తాన్‌లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన యుద్ధ వీరుడు అభినందన్ పట్టుపడితే 24 గంటల్లో ఇండియాకు రప్పించామన్నారు. కొన్ని సంఘటనలు జరిగితే చేతులు ముడుచుకుని కూర్చోబోమన్నారు. బోర్ల దగ్గర మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదు. పెట్టాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి కూడా లేదన్నారు. కేసీఆర్ తన రాజకీయ లబ్ది కోసమే అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. యూరియా మీద వందకు వంద శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. త్వరలోనే రామగుండం యూరియా ఫ్యాక్టరీని నరేంద్ర మోడీ ప్రారంభి స్తారన్నారు. ముఖ్యమంత్రే హింసకు-దాడులకు దిగడం కొత్తగా చూస్తున్నామన్నారు. బడ్జెట్, కేంద్రం, మోడీపై సీఎం కేసీఆర్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. ఇదే సమయంలో విద్యుత్ సంస్కరణలపై ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కామెంట్స్‌పై తీవ్రంగా స్పందించారు. ఫ్రీ కరెంట్ రైతులకే కాదు.. అన్ని వర్గాల వారికి ఫ్రీ గా ఇచ్చినా బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మోటర్లకు మీటర్లు పెట్టాలని ఏ రాష్ట్రానికి కేంద్రం ఆదేశాలు ఇవ్వలేదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మోటర్లకు మీటర్లు పెట్టాలనే ఆలోచన కేంద్రానికి లేదన్నారు. యూరియా సబ్సిడీ గత ఏడాది రూ. 79 వేల కోట్లు ఉంటే.. ఈ ఏడాది 1లక్ష కోట్లు పెట్టామని ప్రకటించారు. అంటే గతంతో పోల్చితే ఈ సారి 30శాతానికి పైగా సబ్సిడీ పెంచామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు. భారత రాజ్యాంగంను ప్రపంచం అంతా పొగడని దేశం ఉండదన్నారు. ఇండియా అంటే ఇందిరా అనే నినాదాన్ని రాజ్యాంగం ద్వారనే ఓడించారని తెలిపారు. రాజ్యాంగ హక్కు వల్లనే హుజురాబాద్‌లో కేసీఆర్ ఓడిపోయారని అందుకే రాజ్యాంగం మారాలని అంటున్నారని మండిపడ్డారు. బీజేపీకి నడ్డా తరువాత ఎవరు అధ్యక్షుడు అవుతారో ఎవరూ చెప్పలేరని... కానీ టీఆర్ఎస్ పార్టీకి కేసీఆర్ తరువాత కేటీఆర్ అధ్యక్షుడు అవుతారన్నారు. బెంగాల్‌లో ఏం జరుగు తుందో తెలుసా కేసీఆర్ అని ప్రశ్నించారు. గత ఏడేళ్లుగా మతకలహాలు లేవని... బాంబ్ పేలుళ్లు లేవని, కర్ఫ్యూలు లేవన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో నెలల పాటు రోడ్లన్నీ మూసివేసి ఉండేవని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల శాంతితో ముందుకు వెళు తున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉద్యోగాలివ్వని కేసీఆర్ మనకొద్దు

### దళిత సీఎంతోనే తెలంగాణకు విముక్తి
### అప్పడే నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు
### టీఎస్‌పీఎస్సీ ముందు షర్మిల మెరుపధర్నా
### అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

హైదరాబాద్,ఫిబ్రవరి15: దళితుడిని సిఎం చేస్తేనే తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, కెసిఆర్ పీడ విరుగడ అవుతుందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఉద్యోగాలు రాకపోవడంతో యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నా సీఎం కేసీఆర్‌లో చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌పీఎస్సీ ఆఫీసు ఎదుట ధర్నాకు దిగిన వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అనంతరం ఆమె పోలీసు స్టేషన్‌లో ధర్నాను కొనసాగించారు. ఉద్యోగాలు రాకపోవడంతో యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నా సీఎం కేసీఆర్‌లో చలనం లేదని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఇవ్వని ఈ సీఎం మనకొద్దన్నారు. తక్షణం కేసీఆర్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం మధ్యాహ్నం ఆమె.. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం టీఎస్‌పీఎస్సీ ఆఫీసు ఎదుటనే ఆమె ధర్నాకు దిగారు. నిరుద్యోగులకు సంఘీభావంగా సాయంత్రం వరకు టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేస్తానని చెప్పారు. అయితే పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణలో నిరుద్యోగులకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముందు మెరుపు దీక్షకు దిగారు. దీంతో పోలీసులు వైఎస్సార్టీపీ నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్నారు. అలాగే షర్మిలను కూడా అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ ఏర్పడి ఏడేళ్లు దాటుతున్నా.. ఇంతవరకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని షర్మిల ఆరోపించారు. వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఉద్యోగాలు ఇవ్వని ఈ సీఎం మనకొద్దన్నారు. తక్షణం కేసీఆర్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నియమించిన బిస్వాల్ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే.. రాష్ట్రంలో లక్షా 90 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి పథకాన్ని కూడా వెంటనే అమలులోకి తేవాలని అన్నారు. ఉద్యోగాలు ఇవ్వడం చేతకాని సీఎం బండకట్టుకొని దేనిలోనైనా దూకితే నిరుద్యోగుల



నెత్తిన పాలు పోసినట్లేనని అన్నారు. దళితుడిని సీఎం చేస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య కనిపించే మన సీఎం కేసీఆర్‌కు తెలంగాణలోని నిరుద్యోగం కనిపించడం లేదా అని ఆమె నిలదీశారు. కొత్త జిల్లాల వారీగా ఉద్యోగాలను భర్తీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ను అడిగితే ఉద్యోగాల భర్తీపై తమకు ఎలాంటి ఆదేశాలు లేవని చెప్తున్నారంటేనే నిరుద్యోగ సమస్యపై కేసీఆర్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో తెలుస్తోందని అన్నారు.

## ఉక్రెయిన్ నుంచి వెంటనే వచ్చేయండి

### భారతీయ విద్యార్థులకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి15: ఉక్రెయిన్ సంక్షోభం నేపథ్యంలో అక్కడ చదువుకుంటున్న భారత విద్యార్థులు స్వదేశానికి తిరిగి రావాలని భారత ప్రభుత్వం సూచించింది.ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర నేపథ్యంలో, అక్కడి భారతీయ మిషన్ భారతీయ విద్యార్థులను స్వదేశానికి తిరిగి రావాలని కోరింది.ఉక్రెయిన్‌లోని చిక్కుకున్న భారతీయులు అక్కడి రాయబార కార్యాలయ అధికారులను కలవాలని సర్కారు కోరింది.యునైటెడ్ స్టేట్స్ కూడా తన ఉక్రెయిన్ రాయబార కార్యాలయ కార్యకలాపాలను రాజధాని కైవ్ నుంచి పశ్చిమ నగరమైన ఎల్వివ్‌కు మారుస్తోందని యూఎస్ విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ తెలిపారు.బిడెన్ అడ్మినిస్ట్రేషన్ రష్యా బలగాలు ఉక్రెయిన్‌పై దాడి చేసినట్లయితే తీవ్ర పరిణామాలుంటాయని పదేపదే హెచ్చరించింది.

### రాహుల్ గాంధీపై అసోం సీఎం అనుచిత వ్యాఖ్యలు

**రేవంత్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు**

హైదరాబాద్,ఫిబ్రవరి15: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫిర్యాదుతో పోలుసులు కేసు నమోదు చేశారు. మహిళలను అవమానించేలా మాట్లాడిన హేమంతపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రేవంత్ సోమవారం పోలీసులను కోరిన సంగతి తెలిసిందే. 48గంటల పాటు చూస్తామని.. అప్పటి వరకు కేసులు పెట్టకపోతే పోలీస్ స్టేషన్‌లు ముట్టడిస్తామన్నారు. ఈ నెల 16వ తేదీ 12 గంటలలోపు అసోం సీఎంను అరెస్ట్ చేయాలని రేవంత్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో అసభ్యకరంగా కామెంట్స్ చేశాడని.. రాజ్యాంగంపై ప్రమాణం చేసి సీఎం పదవిలో ఉన్న హేమంత బిశ్వశర్మ అలా మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. వెంటనే హేమంత బిస్వాపై క్రిమినల్ కేసు నమోదు చేసి, సీఎం పదవి నుండి బర్తరఫ్ చేయాలన్నారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

### ఆశ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు

కరీంనగర్,ఫిబ్రవరి15: కరోనా కాలంలో ఆశ కార్యకర్తలు అందించిన సేవలు వెలకట్టలేనివని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆశ కార్యకర్తలకు 4జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కొవిడ్ వ్యాక్సినేషన్ మొదటి, రెండు డోసులను విజయవంతంగా పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపడంలో ఆశ కార్యకర్తలు ముఖ్య పాత్ర పోషించారని ప్రశంసించారు. ఆశ కార్యకర్తలు ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం, సాంకేతికను అందిపుచ్చుకోవడానికి స్మార్ట్ ఫోన్ లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. స్మార్ట్ ఫోన్ల వల్ల గర్భిణిల ఆరోగ్య సమాచారాన్ని అక్కడికక్కడే ఆన్‌లైన్‌లో నమోదు చేసే వీలు ఉంటుందన్నారు. సుమారు 650 మంది ఆశ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జడ్పీ సీఈఓ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్ బర్త్‌డే సందర్భంగా బట్టలు పంపిణీ

వరంగల్,ఫిబ్రవరి15: సీఎం కేసీఆర్ బర్త్‌డే వేడుకల నేపథ్యంలో మంగళవారం బాలసముద్రం లోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో మానసిక వికలాంగులైన బాల, బాలికలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ కొత్త బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, డాక్టర్ బోయినపల్లి ప్రతీక్, వరంగల్ నగర మున్సిపల్ కార్పొరేటర్ డాక్టర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు శోభన్, అనిల్ రావు, రంజిత్, పద్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈనెల 17 వ తేదీన సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా ముందస్తుగా మూడు రోజులు పాటు రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు బాలసముద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేటినుంచే మేడారం జనజాతర

### గిరిజన జాతరకు భారీగా ఏర్పాట్లు
### నేడు గద్దెనెక్కనున్న అమ్మవారు
### భారీగా తరలివస్తున్న భక్తులు
### పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

ములుగు,ఫిబ్రవరి15: మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన మహాజాతరకు సర్వం సిద్ధమైంది. మాఘశుద్ధ పౌర్ణమి ఘడియల్లో బుధవారం జాతర ప్రారంభమవుతోంది. గిరజనజాతరకోసం జనమంతా మేడారం గద్దెలవైపు కదలుతున్నారు. ఇసుకేస్తే రాలనంతగా గత రెండు మూడు రోజులుగా అమ్మవారి గద్దెలను దర్శించుకుంటున్నారు. ఈ నెల 16న బుధవారం నుంచి 19 వరకు మూడు రోజులపాటు జాతర జరగనుంది. జాతర కోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 75 కోట్లతో చేపట్టిన పనులు పూర్తయ్యాయి. మహా జాతరకు కోట్ల సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మేడారం జాతరకు భారీ సంఖ్యలో భక్తులు రానుండడంతో ట్రాఫిక్ సమస్యపై అధికారులు దృష్టి పెట్టారు. జాతరలో వాహనాల కోసం 33 పార్కింగ్ స్థలాలు, 37 ట్రాఫిక్ హోల్డింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌తో పాటు ఇతరాత్ర సమాచారం తెలిపేందుకు జాతర మార్గంలోని రహదారులపై 20 డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు పెట్టారు. మేడారం మహా జాతరలో మంగళవారం తొలి ఘట్టం ఆవిష్కృతం÷-అయ్యింది. పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి మేడారం తీసుకువచ్చే తంతు చేపట్టారు.

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం, పూనుగొండ్ల నుంచి కోయ పూజారులు గోవిందరాజును పెళ్లికొడుకుగా తయారు చేస్తారు. ప్రత్యేక పూజల అనంతరం మేడారానికి తీసుకువస్తారు. కాలినడకన బయలుదేరి బుధవారం సాయంత్రానికి మేడారం చేరుకుంటారు.

సారలమ్మ సహా రేపు గద్దలపైకి గోవిందరాజు వస్తారు. వనదేవతలను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి లక్షలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. దీంతో మేడారం పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వాహనాలతో పార్కింగ్ స్థలాలు నిండిపోతున్నాయి. వీఐపీ, వీవీఐపీల పార్కింగ్ ఏరియాలు కూడా రద్దీగా మారాయి.ఇప్పటికే అరకోటి మంది మంది భక్తులు తల్లుల గద్దెలను దర్శించుకున్నారు. గద్దెల పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. దర్శనం అనంతరం కిక్కిరిసిపోయాయి. వనదేవతలకు మొక్కులు చెల్లించుకోవడానికి ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి ఒడ్డున ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అనంతరం జంపన్న, నాగులమ్మలకు మొక్కులు చెల్లించుకుని కాలినడకన గద్దెలకు చేరుకుంటున్నారు. క్యూలైన్ల గుండా నిలువెత్తు బంగారాన్ని నెత్తినమోస్తూ సమ్మక్క-సారలమ్మ నామస్మరణలతో జేజేలు కొడుతూ చీర, సారె, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, పసుపు, కుంకుమ సమర్పించుకున్నారు. బాధ్యతలు చేపట్టిన పోలీసు అధికారులు బాధ్యతలు నిర్వర్తించారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నిర్మూలనను సమగ్రంగా చేపట్టారు. నార్లాపూర్ నుంచి మేడారం వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బారులుతీరిన వాహనాలను పార్కింగ్ స్థలాలకు పంపుతూ రద్దీ తగ్గుతున్న క్రమంలో మేడారం వైపు వాహనాలను తరలించారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ సీసీ కెమెరాల ద్వారా భక్తుల రద్దీని అంచనా వేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టారు. మేడారం మహాజాతరకు తరలివెళ్లే భక్తుల కోసం ప్రభుత్వం అధికారిక వెబ్‌సైట్‌తోపాటు మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ములుగు కలెక్టర్ కృష్ణ ఆదిత్య అధికారులతో కలిసి వీటిని ఇటీవలే లాంచ్ చేశారు. వనదేవతల వద్దకు చేరుకునేందుకు రూట్‌మ్యాప్, సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద సమాచారం, జాతరలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన వివిధ రకాల సేవలను వీటి ద్వారా తెలుసుకోవచ్చు. 2018 జాతర నుంచి ఇలాంటి సేవలు భక్తులకు అందిస్తున్న ఆఫీసర్లు ప్రతీ సారి కొత్త ఫీచర్లను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ నెల16 నుంచి19 వరకు జరిగే మహా జాతరకు కోటి మందికిపైగా భక్తులు తరలిరానున్నారని అంచనా. తెలంగాణ, ఏపీతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మేడారం, ఊరట్టం, సమ్మక్క కొలువైన చిలుకలగుట్ట, సారలమ్మ కొలువైన కన్నెపల్లి, రెడ్డిగూడెం, బస్టాండ్ ఏరియా, నార్లాపూర్ తదితర ప్రాంతాలను ట్యాగ్ చేస్తూ ఆయా శాఖల క్యాంపులను అనుసంధానం చేశారు. ముఖ్యంగా కరోనా వ్యాక్సినేషన్ సెంటర్లు, ల్యాండ్ మార్క్స్, పార్కింగ్ ప్లేసెస్, టాయిలెట్స్, హెల్త్ క్యాంపులు, స్నాన ఘట్టాలు, బస్ పాయింట్లు, మిస్సింగ్ అంశాలు యాప్‌లో పొందుపరిచారు. యాప్‌లో ఆఫ్‌లైన్? నావిగేషన్ సౌకర్యం కల్పించారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో యాప్‌లో మరో 9 రకాల సేవలను అందుబాటులో ఉంచారు. మేడారం చేరుకోవడం, మేడారం నుంచి వారి ప్రాంతాలకు వెళ్లడం, ఏదైనా ఇన్సిడెంట్లు జరిగితే రిపోర్టు చేయడం, మిస్సింగ్ అనౌన్స్‌మెంట్ సెంటర్, రిపోర్ట్ మిస్సింగ్‌పర్సన్, పోలీసుల గైడ్‌లైన్స్, ట్రాఫిక్, కరోనా రూల్స్ పొందుపరిచారు. ఎలాంటి సహాయం కావాలన్నా ఈ యాప్? ద్వారా పొందవచ్చు. ట్రాఫిక్ అప్‌డేట్స్ కోసం మేడారానికి వెళ్లే ప్రధాన రూట్లను లింక్ చేశారు. ములుగు నుంచి పస్రా, మేడారం నుంచి పస్రా, ములుగు నుంచి ఆత్మకూరు, ఆత్మకూరు నుంచి వరంగల్ ఇలా రూట్ల వారీగా గూగుల్ మ్యాప్‌కు ఆన్‌లైన్, ఆఫ్ లైన్‌లో అనుసంధానించారు. మేడారం జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని వివరాలతో వీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. పోలీసు, రెవెన్యూ, మెడికల్, ఎండోమెంట్ శాఖల సేవలన్నీ ఒకే దగ్గరకు తెచ్చారు.జాతర రూట్ మ్యాప్, బస్సు సర్వీసులు, అమ్మవార్ల గద్దెలు, జంపన్నవాగు, హెల్త్‌క్యాంపుల వివరాలు భక్తులు పొందవచ్చు.



## కిషన్‌రెడ్డితో చర్చనా..?

### సూర్యాపేటకు వెళితే బీజేపీ బాగోతం ప్రజలే చెబుతారు
### విద్యుత్ సంస్కరణల పేరుతో బ్లాక్‌మెయిల్ చూస్తూ సవాళ్లా
### మీడియా సమావేశంలో విరుచుకుపడ్డ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి15: విద్యుత్ సంస్కరణల పై సీఎం కేసీఆర్ చేసిన వాదన తప్పు అంటున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు..ఆర్థిక సాయానికి కేంద్రం విద్యుత్ సంస్కరణలతో ముడి పెట్టింది నిజం కాదా అని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ నిప్పు.. బీజేపీ నాయకులు ఆయన్ను ముట్టుకుంటే మసై పోతారని తేల్చిచెప్పారు. సీఎం కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు బీజేపీ నేతలు సమాధానం చెప్పలేక సతమతమవుతున్నారని మండిపడ్డారు. బిజెపి నేతలిద్దరూ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ఎల్పీలో మంత్రి జగదీశ్ రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డితో చర్చకు టీఆర్ఎస్ కార్యకర్త కూడా అవసరం లేదు.. తన నియోజకవర్గంలోకి వెళ్లి సాధారణ ఓటరును అడిగినా కేంద్రం ఏం ఒరగబెట్టిందో చెబుతారని మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మాట్లాడిన తీరు చూసి జనం నవ్వుకుంటున్నారు. ఆయనను చూస్తుంటే జాలి వేస్తోందన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. మోడీ ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్కటి అమలు కాలేదు అని మంత్రి నిప్పులు చెరిగారు. కేంద్రం ఏప్రిల్ 27, 2021 నాడు విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. దశలవారిగా అన్ని రంగాల్లో ప్రీపెయిడ్ మీటర్లు పెట్టాలని ఆ పాలసీలో స్పష్టంగా ఉంది. కేంద్రం చెప్పినట్టుగా విద్యుత్ సంస్కరణలకు ఒప్పుకోక పోవడం వల్ల తెలంగాణ ఏటా రూ. 5 వేల కోట్లు నష్టపోతుందని మంత్రి తెలిపారు. మీటర్లు పెట్టిన వారికి, ప్రైవేట్ పరం చేసిన వారికి కేంద్రం సాయం చేస్తోంది అని విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టే ప్రసక్తే లేదు అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. కేసీఆర్ భాష గురించి కిషన్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీజేపీ నేతలు ఎలాంటి భాష వాడుతున్నారో కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రి అయ్యాక తెలంగాణ ఒక్క రూపాయైన తెచ్చారా..? అంటూ ప్రశ్నించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథకు అయిదు పైసలు కూడా ఇవ్వలేదంటూ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టకి జాతీయ హోదా పై ఇప్పటికి ఉలుకు పలుకు లేదంటూ విమర్శించారు. బండి సంజయ్ అదే కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉన్న ప్రాంతంలో ఎంపీగా ఉన్నారని.. ఆయన కూడా నిధులు తీసుకురాలేదని పేర్కొన్నారు. తమ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి, అన్ని లెక్కలు ఉన్నాయని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు ముసాయిదా ఉందని.. కేసీఆర్ మాట్లాడింది నిజమని పేర్కొన్నారు. కేంద్ర సవరణ బిల్లు తప్పా అంటూ నిలదీశారు. ప్రజల నుండి వ్యతిరేకత వస్తుంది అని భయపడి 2021 ఏప్రిల్లో దొడ్డి దారిన విద్యుత్ ముసాయిదా బిల్లు తెచ్చారని జగదీశ్ రెడ్డి విమర్శించారు. మొత్తం



మీటర్లు పెడితే, ప్రైవేటైజేషన్ చేస్తే 25 మార్కులు అని ఇందులో ఉందని వెల్లడించారు. మీటర్లు పెట్టనందుకే మమ్మల్ని వేధిస్తున్నారన్నారు. వీటిపై బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని లేదంటే మాట్లాడకుండా కూర్చోవాలంటూ హితవు పలికారు. తెలంగాణ ఉద్యమంలో బండి సంజయ్ ఎక్కడున్నారని.. ఇవన్నీ మాట్లాడటానికి కిషన్ రెడ్డికి సిగ్గు అనిపించటం లేదా అని పేర్కొన్నారు. మా భాషపై మాట్లాడుతున్నారు.. మీ జాతీయ నాయకులు మాట్లాడేది ఏ భాష అంటూ పేర్కొన్నారు.

## ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర!

**నేటి ఉదయం ఉక్రెయిన్‌పై దాడికి సిద్ధమైన రష్యా!!**
**పలు కీలక విషయాలు వెల్లడించిన అమెరికా నిఘా సంస్థలు**

మాస్కో,ఫిబ్రవరి15: కొన్ని రోజుల నుంచి రష్యా- ఉక్రెయిన్ సరిహద్దుల్లో టెన్షన్ నెలకొన్న విషయం తెలిసిందే. రష్యా ఉక్రెయిన్‌పై ఎప్పుడైనా దాడి చేసే అవకాశముందని అమెరికా పేర్కొంటోంది. ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు సైతం అమెరికా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడంది. ఈ క్రమంలో ఉక్రెయిన్‌పై రష్యా ఎప్పుడైనా దండయాత్ర చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో మరో వార్త మరింత భయాన్ని పెంచింది. రష్యా మంగళవారం అర్ధరాత్రి (తెల్లవారుజామున 1 గంటలకు) ఉక్రెయిన్‌పై దాడి చేయనున్నట్లు అమెరికా నిఘావర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు %ఖూ% ప్రభుత్వంలో నాటో దళాలు హెచ్చరించినట్లు సమాచారం. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ సరిహద్దు నుండి రష్యా తన దళాలను వెనక్కి తీసుకున్నట్లు అంతకుముందు రోజు ప్రకటించారు. దీనిని అమెరికా అధికారులు తోసిపుచ్చారు. ఫిబ్రవరి 16న భారీ క్షిపణి బ్లిట్జ్ మరియు 200,000 మంది సైనికులతో దండయాత్రను ప్రారంభించే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. నాటో సెక్రటరీ జనరల్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ బ్రస్సెల్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. రష్యా దళాల ఉపసంహరణ వాదనలను తోసిపుచ్చారు. ఉక్రెయిన్‌తో సరిహద్దుల్లో రష్యా చేపట్టిన చర్యల్లో ఇప్పటివరకు ఎలాంటి తీవ్రత తగ్గడాన్ని తాము చూడలేదని ఆయన చెప్పినట్లు వార్తా సంస్థ %దీదీజ% పేర్కొంది. ఉక్రెయిన్ సరిహద్దుల చుట్టూ ఉన్న రష్యా బలగాలు దండయాత్రకు పాల్పడతాయనే భయంతో ఉక్రెయిన్ సమీపంలో మోహరించిన కొన్ని సైనిక బలగాలు తమ స్థావరాలకు తిరిగి వస్తున్నాయని మాస్కో తెలిపింది. ఈ విషయంపై పశ్చిమ దేశాలతో దౌత్య మార్గాలను తెరిచి ఉంచడానికి సిద్ధంగా ఉన్నామని మాస్కో సోమవారం ప్రకటన చేసింది. అమెరికా దాని నాటో మిత్రదేశాలు రష్యా ఏదైనా చర్యలకు పాల్పడితే.. మూల్యాన్ని చెల్లించక తప్పదని పదేపదే హెచ్చరిస్తున్నాయి. కాని వారు కొన్నిసార్లు ఐక్య ఫ్రంట్‌ను ప్రదర్శించడానికి చాలా కష్టపడ్డారు. తన భూభాగంలో అవసరమైన చోట బలగాలను మోహరించే హక్కు తమకు ఉందని రష్యా పదే పదే పేర్కొంటోంది. ఉక్రేయన్ పాశ్చాత్య ఆందోళనలను మిలిటరీ బిల్డింగ్ గురించి తోసిపుచ్చింది. సోమవారం క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఉక్రెయిన్ తూర్పు ఉక్రెయిన్‌లో రష్యా-మద్దతుగల తిరుగుబాటుదారులతో నియంత్రించబడుతున్న భూభాగాల సమీపంలో తన బలగాలను పెంచడం ద్వారా ఉద్రిక్తతలకు ఆజ్యం పోస్తున్నారని ఆరోపించింది.



# మేడారంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి

**కరీంనగర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** మేడారం సమ్మక్క-సారాలమ్మ జాతరలో



బందోబస్తుకు వెళ్లిన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు రమేష్ కరీంనగర్ జిల్లా తీగలగుట్టపల్లికి చెందినవారు. గత నెలలో స్థానికత జి.ఓ ప్రకారం రమేష్ గంభీరావుపేట పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. రమేష్ మృతిపట్ల మంత్రి కేటీఆర్, సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్, స్థానిక సిఐ మొగిలి, గంభీరావుపేట ఎస్.ఐ. మహేష్ తో పాటు పోలీసు సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. మృతుని కుటుంభాన్ని పోలీసు శాఖ తరపున అన్ని విధాలా ఆదుకుంటామని సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్, సి.ఐ. మొగిలి అన్నారు.

## సహస్ర లింగాలయంలో త్రిమూర్తుల కళ్యాణ వేడుకలు

**జగిత్యాల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సహస్ర లింగాల దేవాలయంలో మంగళవారం త్రిమూర్తుల కళ్యాణ వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కళ్యాణ వేడుకలు తిలకించి నేత్రానంద భరితులయ్యారు. విచ్చేసిన భక్తులకు కళ్యాణ అక్షింతలతో పాటు ఆశీర్వచనము అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్



చైర్మన్ గిరి నాగభూషణం, నలమాసు గంగాధర్, కొయ్యడ రమేష్, చంద్రశేఖర్, కొత్త ప్రతాప్ కొత్త మోహన్, గంప వేణుగోపాల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**హుజూరాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు) :** 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు ప్రతి పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వ నిర్ణయం మేరకు ప్రాథమికోన్నత పాఠశాల హుజురాబాద్ లో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించినారు. గ్రంథాలయ పుస్తక ప్రదర్శన నిర్వహించారు. మరియు గ్రంథ పఠనం కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్గం రాధాకృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీమతి జయశ్రీ, బాణోత్ వీరన్న నాయక్, తిరుమల, శ్రీ దాస్యం చంద్ర ప్రభాకర్, నీలం సంపత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, విజయ, తదితరులు పాల్గొన్నారు. ఈ



కార్యక్రమం లక్ష్యాలను మరియు ఉపాయోగాలను వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని మరియు గొప్ప, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్ర చదివి వారిని ఆదర్శంగా తీసుకొని గొప్ప వారుగా తమ జీవితాన్ని మల్చుకోవాలని వక్తలు ప్రసంగించారు.

కాంగ్రెస్ మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా జిల్లా కాంగ్రెస్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి నియామించిన కాంగ్రెస్ జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు పడాల రాహుల్



## హుండీలు అందజేత

**స్టేషన్ఘన్పూర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** మండలంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ క్లబ్ వరంగల్ స్పోర్ట్స్ సంయుక్త నిర్వహించ కార్యక్రమం లయన్ డాక్టర్ తాళ్ల రవి సహాయ సహకారాలతో ఇప్పగూడెం లోని సమ్మక్క సారలమ్మ గద్దెలు దగ్గరికి ఈఓ లక్ష్మీ ప్రసన్నకు హుండీలు







అందజేయడం జరిగింది. మరియు చిల్పూర్ మండల కేంద్రంలోని లింగంపల్లిలో గల శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దలకు హుండీని దేవాలయ సిబ్బందికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ అధ్యక్షుడు లయన్ గట్టు శ్రీనివాస్ లయన్ గొడిశాల శివరామ కృష్ణ, లయన్ పులిగిల్ల సంజయ్, కొల్లూరి ఆనందం, ఆరూరి జయప్రకాష్, కొల్లూరి మహేష్, కందిమల్ల కృష్ణమూర్తి, నాగ బండి సతీష్, మరియు సమ్మక్క-సారలమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గడ్డం శ్రీరాములు ను సన్మానించిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు



# సీ.ఎం. పుట్టినరోజును పురస్కరించుకుని పండ్ల పంపిణీ

### సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌ల చిత్రపటానికి పాలాభిషేకం

**చిగురుమామిడి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** ఎమ్మెల్యే సతీష్ కుమార్ తోనే హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం సాధ్యమవుతుందని





చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ టిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం నవాబుపేట గ్రామంలో రోడ్ల నిర్మాణానికి 39 కోట్లు మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ల చిత్రపటాలకు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఎన్నో ఏళు ్లగా రోడ్డు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే సతీశ్ కుమార్ విజ్ఞప్తి మేరకు 39 కోట్లు మంజూరయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు.

అనంతరం సీఎం కేసీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి వేణు, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమాన్లు సత్యనారాయణ, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, గ్రామ ఉపాధ్యక్షులు మద్దెల రమేష్, ఆజేందర్ రెడ్డి, శరబందన్ రెడ్డి, పోతరవేని ఆగయ్య, కంది వేణు, మేకల మల్లేశం, పోతరవేని రాజయ్య, దొనపాటి కృష్ణారెడ్డి, గుళ్ల సదయ్య, గుళ్ల సంపత్, దామ సదయ్య, కొండల్ రెడ్డి, గుళ్ల బాలయ్య, ఎడేళ్లి మల్లయ్య, వరికోలు శ్రీనివాస్, పిల్లి శేఖర్, పిల్లి రమేష్, పిల్లి తిరుపతి, బొల్లి సంపత్, శ్రీపతి రెడ్డి, బొల్లి రవీందర్, వరికోల్ వెంకటేశం, మర్రి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

### మాతా శిశు హాస్పిటల్‌లో

# బాలింతలకు పండ్లు, కెసిఆర్ కిట్ల పంపిణీ

**జనగామ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** ఈనెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్




ప్రెసిడెంట్ కె.రామారావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా చంపక హిల్స్ లోని మాతా శిశు హాస్పటల్‌లో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బాలింతలకు పండ్లు, కెసిఆర్ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి మాట్లాడుతూ మాతా శిశు హాస్పిటల్ లో అధునాతన సౌకర్యాలతో రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చికిత్స అందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనని, ప్రతి మహిళా ఇక్కడి ప్రసూతి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి. మేకల కళింగ రాజు, జెడ్పిటిసి నిమ్మతి దీపిక రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బాల్దె విజయ సిద్దిలింగం, మునిసిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు,మండల రైతు కోర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నిమ్మల స్వామి, కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, జనగామ మండల మహిళా అధ్యక్షురాలు (పెంబర్తి ఉప సర్పంచ్) చిన్నబోయిన రేఖ, కౌన్సిలర్ పగిడిపాటి సుధా, కౌన్సిలర్లు, యంపిటిసిలు, సర్పంచులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**ధర్మపురి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంగా, నవనార సింహ క్షేత్రాలలో నొకటిగా, రాష్ట్రంలో మిగుల ప్రాచుర్యము నొందిన ప్రాచీన పుణ్య గోదావరీ తీరస్థ తీర్థమైన ధర్మ పురి క్షేత్రంలో సమ్మక్క



సారలమ్మ జాతర ఉత్సవ వేడుకలు వైభవోపే తంగా జరుగనున్నాయి. ఈ నెల 15 నుండి 19 వరకు సాంప్రదాయ రీతిలో నిర్వహించనున్న ఉత్సవాలకై వంశపారంపర్య కార్యనిర్వాహక కమిటి గౌరవాధ్య క్షులు ఎ.నర్సయ్య, అధ్యక్షులు వొల్లెపు శంకర్, మరియు సభ్యుల ఆధ్వర్యంలో, దేవస్థాన ఉత్సవ ఇంచార్జి దేవళ్ళ కిరణ్ పర్యవేక్షణలో జాతరా నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేశారు. గతంలో దేవాదాయ శాఖామాత్యులుగా ఉన్న బుగ్గారం చివరి శాసనస భ్యులు జువ్వాడి రత్నాకర్ రావు సహకారంతో జాతరా స్థలంలో బోరుబావిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ నూతన రహదారికి సహకరించడం జరిగింది. ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ నేతృత్వంలో, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయాలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ధర్మపురి క్లస్టర్ ప్రభుత్వ ఆసుపత్రి పక్షాన, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌ కర్యాలు కలుగకుండా మున్సిపాలిటీ చైర్ పర్సన్ సత్తమ్మ, కమిషనర్, సిబ్బంది పర్యవేక్షణలో త్రాగునీటి తదితర వసతులు కల్పిస్తున్నారు.

**జాతర కార్యక్రమ వివరాలు:**

శ్రీ సమ్మక్క సారలమ్మ, ధర్మపురి వారి జాతర మహోత్సవములు స్వస్తిశ్రీ ప్లవనామ సంవత్సర మాఘ శు. చతుర్దశి నుండి బ. తదియ వరకు, 15-02-2022 మంగళవారం నుండి తేది 19-02-2022 శనివారము వరకు అత్యంత వైభవముగా నిర్వహించ బడుతాయి.

**జాతర కార్యక్రమములు:**

15న మంగళవారము రోజున పొలిమేర బంధము, అంకమ్మ, లక్ష్మీదేవి, ఎల్లమ్మ, పంచ పాండవుల పూజ, పౌర్ణమి బుధవారము రోజున సాయంత్రం 6 గంలకు ఘట కుండలు, వనం గద్దె నిండుకొనుట రాత్రి 9-00 గం.లకు శ్రీ సారలమ్మ దేవత గద్దె నొండుకొనుట, 17న గురువారము తెల్లవారు ఝామున 4 గం.లకు శ్రీ సమ్మక్క దేవత గద్దె నిండుకొనుట, 18న శుక్రవారము రోజున పూజా కార్యక్రమములు, మొక్కుబడులు చెల్లించుట, పూజలు, 19న శనివారము సాయంత్రం 6 గం?లకు బలిహరణ, అమ్మవార్ల వన ప్రవేశము తదితర కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తు న్నట్లు ఉత్సవ ప్రత్యేకాధికారి కిరణ్ కుమార్, అధ్యక్షులు శంకర్ వివరించారు.

కార్యక్రమాలలో భక్తులు అత్యధికంగా హాజరై ఉత్సవ వేడుకలను జయప్రదం చేయాలని చైర్మెన్ శంకర్, ఈఓ కిరణ్ విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయాలి

### యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, ఓరం ప్రియాంక

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్ని కల సమయంలో హామినిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంకా జాప్యం చేయకుండా, వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయాలని సనత్ నగర్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఓరం ప్రియాంక డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె పద్మారావునగర్‌లో మీడియాతో మాటా ్లడుతూ.... ఏండ్ల తరబడిగా జాబ్స్



నోటిఫికేషన్లను ఇవ్వకుండా జాప్యం చేస్తుండటంతో తల్లిదండ్రులు తమపై పెట్టుకొన్న ఆశలను నెరవేర్చలేని నిస్సాహయక స్థితిలో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో హామి ఇచ్చిన సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక, ఏరు దాటాకా తెప్ప తగలేసినట్లు యువతను గాలి కొదిలేశారని పేర్కొన్నారు. యువతను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోవు ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఓరం ప్రియాంక హెచ్చరించారు. గత 38 నెలలుగా నిరుద్యోగులకు బాకీ పడ్డ నిరుద్యోగ భృతి రూ 1, 14, 608 రూపాయలను ఒక్కొక్క నిరుద్యోగికి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 2 లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. అమర వీరుల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణలో దళిత సీఎం, దళితులకు 3 ఎకరాల భూమి, లక్షలాది ఉద్యోగాలు, దళిత బంధు ...ఇలా ఎన్నో రకాలుగా ప్రజలను ఇంకా ఎంతకాలం మభ్యపెడతారని ప్రియాంక ప్రశ్నించారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, కిరీటా, వికాస్, నరేశ్, సందీప్ ఆనంద్, మల్లికార్జున్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు చెల్లించుకున్న ఎంపీపీ జొన్నగోని

**తరిగొప్పుల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని బొంతగట్టునాగారం బొత్తలపర్రె గ్రామాల శివారు నందు శ్రీ ఏడు పోచమ్మ గద్ద దగ్గర సమ్మక్క సారలమ్మ లకు మరియు ఏడుపోచమ్మ గుడి మొక్కులు చెల్లించుకున్న ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భక్తులకు అన్ని సౌకర్యాలు రక్షణ వైద్యం విద్యుత్తు నిరు కల్పించాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ నిర్వహణ అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచించారు ఈ కార్యక్రమంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ కుర్రె మల్లయ్య, ఎంపీడీవో జయరావు, ఇరుమల్ల రాజయ్య, భుక్య రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.





జగిత్యాల అర్బన్ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత. పాల్గొన్న ఎంపీపీ ములసాపు లక్ష్మి, జెడ్పీటీసీ మహేష్, ఏఎంసి చైర్మెన్ దామోదర్ రావు, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ఎంపిడివో స్వరూపరాణి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, తదితరులు



గతంలో కారు ప్రమాదవశాత్తు ఎస్.ఆర్.ఎస్.పి. కాల్వలో పడి మరణించిన అడ్వకేట్ అమరేందర్ రావు కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా ద్వారా మంజూరు ఐన రూ. 6,00,000/- చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.



# నేడే యువజన కాంగ్రెస్ నిరుద్యోగ దీక్ష

**ధర్మపురి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర నిరుద్యోగ దినోత్సవంగా ప్రకటించారని, తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని, గత 38 నెలల నిరుద్యోగ భృతి రూ. 114608/- వెంటనె చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులు శివసేన రెడ్డి గారి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 16 వ తేదీన నిరుద్యోగ నిరసన దీక్ష ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు ధర్మపురి పట్టణంలో చేస్తున్నట్లు యువజన కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు.

# సీఎం కేసీఆర్ బర్త్ డే వేడుకలు

### అంధుల పాఠశాలలో అన్నదానం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని మంగళవారం బన్సీలాల్ పేట డివిజన్ లోని దేవనార్ అంధుల పాఠశాలలో విద్యార్థులకు టీ ఆర్ ఎస్ నాయకులు అన్నదానం నిర్వహించారు. మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఆదేశాల మేరకు సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను



3 రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేశన్ రాజు, నాయకులు నామాల ప్రేమ్ కుమార్, ఫాహిమ్, ముక్రం, నాగభూషణం, కమల్ కుమార్ లతో పాటు ఎస్సీ, బీసీ, మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో తెరాస పండ్ల పంపిణి

**ధర్మపురి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పుట్టినరోజు సందర్భంగా జరుపనున్న3 రోజుల వేడుకల్లో భాగంగా తెరాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరియు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో పట్టణ తెరాస నాయకులు పండ్ల పంపిణీ చేసారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, అయ్యోరి



రాజేష్, సునీల్, శ్యామ్, సంగి శేఖర్, ఆకుల రాజేష్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు వేణు, అశోక్, యునుస్, సుధాకర్, వసంత్, నాయకులు మురికి శ్రీను, నర్సయ్య, గిరిధర్, కొమురయ్య, తిరుపతి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శ

**చిగురుమామిడి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** చిగురుమామిడి జడ్పీటీసీ గీకురు రవీందర్ తండ్రి వీరయ్య ఇటీవల మరణించారు మంగళవారం రోజున బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు జడ్పీటీసీ కుటుంబాన్ని మరియు వీరయ్య సతీమణి బాలవ్వ ను పరామర్శించి ఓదార్చారు. జడ్పీటీసీ గీకురు రవీందర్ తో మాట్లాడి వీరయ్య మృతికి గల కారణాలు తెలుసుకుని వీరయ్య చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దాసరి ప్రవీణ్ కుమార్ నేత తో పాటు బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మామిడి చంద్రమౌళి, బొమ్మనపల్లి వార్డు సభ్యులు మాచమల్ల రమణయ్య, ఇందుర్తి ఉపసర్పంచ్ తోట సతీష్, బీసీ నాయకులు ఏలూరు బాలరాజు, కొడుముంజ శ్రీనివాస్ తదితరులున్నారు.



# సదరం నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారంపై విచారణకు ఆదేశించాలి : మేడిపల్లి సత్యం

**కరీంనగర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా ప్రధానాసుపత్రిలో ఉమ్మడి



కరీంనగర్ జిల్లా వికలాంగ బాధితులకు జారీ చేయాల్సిన సదరం సర్టిఫికేట్లు అనర్హులకు జారీ చేస్తూ అర్హులకు అన్యాయానికి గురి చేస్తున్న వైద్యులు మరియు సిబ్బందిపై వెంటనే విచారణ జరిపి బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని చొప్పదండి కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ కు మరియు పోలీసు కమీషనర్ కు లేఖలు రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత 6 నెలలుగా అర్హులకు ఇవ్వాల్సిన సదరం సర్టిఫికేట్లు అనర్హులకు ఇస్తూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనివల్ల అనర్హులు వివిధ వికలాంగ కోటలో సీట్లు మరియు ఉద్యోగాలు సాధిస్తూ అర్హులకు అన్యాయం జరుగుతుంది. కావున వెంటనే విజిలెన్స్, సీఐడీ ద్వారా విచారణ చేసి ఈ వ్యవహారంలో జోక్యం ఉన్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## కళికోటలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్

### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

**కథలాపూర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** కళికోట గ్రామంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. బంజారా వాసీలు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమని బంజారాల ఆరాధ్య గురువు సంత్



సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలని ఆయన బోధనలను అందరూ ఆచరించాలని కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు సరోజ సీతారాం నాయక్, లావుడ్య సరిత రవీందర్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. బంజారా యువతుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## రామంచలో ఇసుక డంప్ సీజ్

**చిగురుమామిడి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** రామంచ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను డంప్ చేసి ఉన్నారని సమాచారం రావడంతో చిగురుమామిడి ఎస్సై సుధాకర్, చిగురుమామిడి గిర్దావార్ శైలజ మరియు సిబ్బంది కలిసి అంటకాలపల్లి చేరుకోగా, శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు 6 ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించడం జరిగింది.



## రాజేశ్వరి సేవా సదన్‌లో పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణి

**జనగామ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** ఈనెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో రాజేశ్వరి సేవా సదన్ అనాధ వృద్ధాశ్రమములో పండ్లు, నిత్యావసర సరుకులు జనగామ జిల్లా పరిషత్



చైర్మన్, టి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, కో ఆప్షన్ నెంబర్ మదర్, కొడకండ్ల జెడ్పీటీసీ సత్తెమ్మ-బిక్షపతి నాయక్, స్టేషన్ ఘనపూర్ మండల యూత్ అధ్యక్షుడు గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గంలోని రఘునాథ్ పల్లి, స్టేషన్ ఘణపూర్ టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఈనెల 18న స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల ఎంపికలు

**ధర్మపురి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్, జిల్లాలలోని స్పోర్ట్స్ స్కూల్స్ లలో 4వ, 5వ తరగతి లో ప్రవేశాలకు 2021-2022 విద్యా సంవత్సరాలకు అర్హులైన విద్యార్థుల ఎంపిక, ఈనెల 18న శుక్రవారం ఉదయం 9:30 నిమిషాలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మపురి ఆవరణలో జరుగుతాయని మండల విద్యాధికారి బత్తుల భూమయ్య తెలిపారు. ప్రస్తుతం 4వ,5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9 అంశాలలో (ఎత్తు, బరువు , ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ ఫుట్, 6, 10మీటర్ల షటిల్ రిలే పరుగు, 30 మీ. విద్యార్థులు ఫ్లయింగ్ స్టార్ట్, 800 మీటర్ల పరుగు) పరీక్షలు నిర్వహించి, ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జగిత్యాల జిల్లా స్థాయి ఎంపికలకు పంపుతామని ఆయన తెలిపారు. ఎంపికలలో పాల్గొనే విద్యార్థులు 4, 5 తరగతుల లోని వారు, 10 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని, జనన ధ్రువీకరణ పత్రాన్ని తమ పాఠశాల నుండి తీసుకుని రావాలని, ఆధార్ కార్డు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఉన్నత ఫిజికల్ డైరెక్టర్ కె. కవిత 8985653380, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ టీచర్ అటుకుల స్వప్న 7893866203 లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# గోవింద నామ స్మరణతో మార్మోగిన సింగాపురం

**హుజురాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలం సింగాపురంలోని శ్రీ పద్మావతీ గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న



26 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు మంగళవారం ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామ స్మరణతో మారుమోగిపోయింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజైన మంగళవారం హోమం, ఇతర పూజ కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు - సరోజినీ దేవి దంపతులు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. స్వామి వారి, అమ్మవారి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి వాహన సేవను నిర్వహించారు. భక్తులు గోవింద నామ స్మరణ చేస్తూ రథాన్ని ముందుకు నడిపించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు, చివరి రోజైన బుధవారం ఉదయం 10-30 గంటలకు స్వామి



వారి కల్యాణోత్సవం జరుగుతుందని, ఈ కల్యా ణోత్స వానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆలయ సభ్యులు, ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కోరారు. వేద పండితులు వేదపండితులు వానమామలై గోపీనాథ చార్యులు, చిట్యాల భరత్ కుమారాచార్యులు, ఘన్ముకుల సంతోష్ కుమారాచార్యులు, పందిళ్ళ చంద్రశేఖర్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు చక్రపాణి రఘునాథాచార్యులు వేదపఠనం చేసారు. కిట్స్ ప్రిన్సిపాల్ డా. కందుకూరి శంకర్, ఆలయ సభ్యులు కేతిరి గోపాల్ రెడ్డి, కటంగూరి రామచంద్ర రెడ్డి తదితరులు రెండోరోజు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. విద్యుత్ దీపాలతో, ప్రత్యేక అలంకరణలతో ఆలయం చూపరులను, భక్తులను కట్టిపడేసింది.

## ఆత్మహత్యకు పాల్పడిన లావణ్యకు న్యాయం చేయాలి : ఎబివిపి

**కరీంనగర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** తమిళనాడులో లావణ్య అనే అమ్మాయి (మిషనరీ విద్యాసంస్థలు) అమ్మాయిని మతం మారాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేయటం జరిగిందనీ ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీనగర్



శాఖ ఆధ్వర్యంలో గీత భవన్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మల్యాల రాకేష్ మాట్లాడుతూ.... లావణ్య ఆత్మహత్యకు పాల్పడే విధంగా మానసిక క్షోభకు గురి చేసి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా లావణ్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి నిధి త్రిపాఠి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముందు ధర్నా నిర్వహిస్తున్న తరుణంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం జరిగిన లావణ్యకు న్యాయం చేయాల్సిన విషయం తుంగలో తొక్కి ఏబీవీపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి కేసులు నమోదు చేసి రిమాండ్కు పంపించడానికి ఎబివిపి తీవ్రంగా ఖండిస్తుంది.

తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే లావణ్యకు న్యాయం చేయాలి. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ నైతం మహేష్ నగర సంయుక్త కార్యదర్శి నందు నగర కార్యవర్గ సభ్యులు వంశీ, వెంకటేష్, అరుణ్, శ్రీ వర్ధన్, నితీష్, రాకేష్, నాగరాజ్, అజయ్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు



**జనగామ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** బంజారాల గురువు సంత్ సేవాలాల్ మహరాజ్ 283 వ జయంతి వేడుకలను జనగామ జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ డా. లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ.... సంత్ సేవాలాల్ మహరాజ్ అహింస పాపమని,మత్తు ధూమపానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు ఇతరులకు కూడా ఆదర్శ పురుషుడయ్యారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ ఏసీపీ గజ్జి క్రిష్ణ, జనగామ టౌన్ సి.ఐ. బాలాజీ వరప్రసాద్‌లు పాల్గొని సేవాలాల్ సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వాంకుడోతు అనిత, లంబాడా హక్కుల పోరాట సమితి నాయకుడు స్వామి నాయక్, మూడ్ లక్ష్మణ్ నాయక్, వాసి నాయక్, నరేష్ నాయక్, మీట్యా నాయక్, బికోజి నాయక్, దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 283వ సద్గురు శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి

**నర్మెట ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో 283 వ సద్గురు శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహ



రాజ్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దరావత్ రాజు నాయక్ మాట్లాడుతూ... 18 కోట్లకు పైగా దేశ వ్యాప్త బంజారాలు, సుమారు 60 లక్షల తెలంగాణ లంబాడీల ఆరాధ్య దైవం "సద్గురు శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15 న ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. ప్రతి సంవత్సరం జయంతి సందర్భంగా కనీసం 10 కోట్ల రూపాయలు జయంతి నిధులు మంజూరు చేయాలని, మరియు ఆలయ ధూప దీప నైవేద్యం, లంబాడా పూజారులకు గౌరవ వేతనం అందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు పాతూరి కర్ణాకర్ రెడ్డి,బిజెపి మండల ఉపాధ్యక్షులు చిర్ర తిరుపతి రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి శ్రీనివాసరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాన బోయిన మహిపాల్, బిజెపి మండల కార్యదర్శి ధరావత్ వినోద్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలు రాజు, గిరిజన నాయకులు భూక్యశ్రీను, ధారవత నరేష్, రాజు కిషోర్ రాజయ్య పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ చట్టం కుల వృత్తులకు గుదిబండ

**హుజూరాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** రజక సంఘాల సమితి యువజన రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయి కృష్ణ కేంద్ర సర్కార్ నూతన విద్యుత్ చట్టం



కులవృత్తులకు గుదిబండగా మారుతుందని వెంటనే కేంద్రం విద్యుత్ చట్టాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం రజక సంఘాల సమితి యువజన రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మ టూరి సాయి కృష్ణ పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రైవేటీకరణ పేరుతో దేశాన్ని కార్పోరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం దోచి పెడుతుదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విద్యుత్ చట్టం ద్వారా తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని కులవృత్తులు చేసుకుంటున్న రజకులు, నాయి బ్రాహ్మణులు కోల్పోయే పరిస్థితి తలెత్తుతుందని, నూతన విద్యుత్ చట్టం అమలైతే రాష్ట్రంలో సుమారుగా 75 వేల మంది రజక, నాయిన బ్రాహ్మణులు రోడ్డుపై పడాల్సి వస్తుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ చట్టాన్ని విరమించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నల్ల బాలరాజు, కొలిపాక రవి, కొలిపాక చిన్న రవి పాటు హుజురాబాద్ రజక సంఘం మండల అధ్యక్షుడు నాగవల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారాలమ్మ జాతరకు సెలవు రోజు ప్రకటించాలి

### ముఖ్యమంత్రికి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి విజ్ఞప్తి

### నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి - వైద్య ప్రవీణ్ కుమార్

**ములుగు ఫిబ్రవరి 15(ప్రజా మంటలు): ములుగు జిల్లా** మేడారం లో జరుగు శ్రీ సమ్మక్క- సారాలమ్మ జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర గా ప్రసిద్ధి చెందింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక నిధులు కేటాయించింది. ప్రస్తుతం జాతర సందర్భంగా వరంగల్ ఉమ్మడి



జిల్లా మాత్రమే ప్రభుత్వ సెలవు దినం గా వుంది. రాష్ట్ర వ్యాప్తంగా జాతర ను ప్రజలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం సెలవు లేక పోవడం వల్ల ఉద్యోగులు , విద్యార్థులు ప్రైవేట్ ఉద్యోగులు నిత్య కూలీలు ఇలా ప్రతి ఒకరు ఇబ్బంది కి గురి అవుతున్నారు. ప్రభుత్వం జాతర లో ని 2 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా సెలవు ప్రకటించడం వల్ల ప్రభుత్వ ఉద్యగులకు , మరియు విద్యార్థుల కు సౌకర్యావంతగా ఉంటుంది. హైదరాబాద్ మరియు రాష్ట్ర సరిహద్దుల నుంచి ప్రజలు ప్రయాణ దూరం ఎక్కువగా ఉండటం వల్ల కూడా సెలవు రోజు లేక పోవడం వల్ల ప్రజలు తీవ్రఇబ్బందిలకు గురి అవుతున్నారు. ముఖ్యమంత్రి చొరవ చూపి జాతర లో ని రెండు ప్రభుత్వ సెలవులు ప్రకటించాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తరుపున విజ్ఞప్తి మరియు డిమాండ్ చేస్తున్నాము.



# సీఎం సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే

**రాయికల్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణానికి చెందిన 12 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 3,72,500 విలువగల చెక్కులను లబ్దిదారుల ఇంటింటికీ బైక్ పై వెళ్లి స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. మాట్లాడుతూ దేశంలో సంక్షేమం ప్రతి ఇంటికి అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే నని, గతంలో సీఎం సహాయ నిధి నిధులు ఆంధ్రాకు వెల్లేవని నేడు రాష్ట్ర ఏర్పాటు ద్వారా మన నిధులు మనకు దక్కుతున్నాయి అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఉద్యమ ఫలితమే నేడు పట్టణాల్లో, గ్రామాల్లో నిధులు కోట్లలో వస్తున్నాయి అని ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కరోనా తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రజలు కొంత భయం లేకుండా బయటకు రావడం, మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యం కు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి అని, సోదర భావం, స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటే మన ఆలోచనలు, ఏకాగ్రత పెరుగుతుందని కాబట్టి క్రీడలను ప్రతి ఒక్కరూ రోజు వారి పనుల్లో భాగం చేసుకోవాలి అని తద్వారా శరీరం ఫిట్ గా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మోర హన్మాండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్, కోల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవి జాతరలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్

**మంచిర్యాల/జగిత్యాల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని కవ్వాలు గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతరకు విచ్చేసి



ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కవ్వాల్ గ్రామ గౌడ సంఘ నాయకులు మొట్టమొదటి సారిగా విచ్చేసిన జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ గొల్లపల్లి చంద్ర శేఖర్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరేష్ గౌడ్, రాజు గౌడ్ పాల్గొన్నారు.

అదేవిధంగా జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవి బోనాల జాతరలో ఆయన పాల్గొన్నారు. మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొని మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ ఘనంగా సత్కరించారు.

## రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### - యూత్ కాంగ్రెస్ డిమాండ్

**జనగామ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** తెలంగాణ యువజన కాంగ్రెస్ ఈ నెల 17వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిరసనగా ఈ



దినాన్ని రాష్ట్ర నిరుద్యోగ దినోత్సవంగా ప్రకటించడం జరుగుతుందని యూత్ కాంగ్రెస్ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని, గత 38 నెలల నిరుద్యోగ భృతి రూ. 114608/- వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించి ఈ నిర్ణయం ప్రకటించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివ రాజ్ యాదవ్, వివిధ మండలాల యువజన కాంగ్రెస్ నాయకులు పిడుగు రమేష్, ఎండీ ముజ్జు, కసిరెడ్డి శ్రీనివాస్, నిడిగొండ విజయ్ కుమార్, బండ ప్రభాకర్, ప్రకాష్, గుంటుపల్లి హరినాథ్, రఘు గౌడ్, బల్దె విజయ్, భూక్యా వినోద్ నాయక్, హరిబాబు, హబీబ్, చందు, శ్రీనివాస్, రాజు, నరేష్, అశోక్ పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు



**జనగామ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** హైదరాబాద్‌లో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్‌లో గెలుపొందిన టైక్వాండో స్టూడెంట్స్‌కి మంగళవారం టైక్వాండో అధ్యక్షులు చిట్యాల ఉపేందర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి గెలుపొందిన స్టూడెంట్స్ కు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ టైక్వాండో మార్షల్ నేర్చుకొని కన్న తల్లిదండ్రులకు ఊరికి దేశానికి మంచి పేరు తేవాలని కోరారు.ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. జె.ఏ.సి. మంగళంపెల్లి రాజు మాట్లాడుతూ.... జనగామ నుంచి ఒలంపిక్స్ లో అడుగుపెట్టి జనగామ పేరు నిలబెట్టాలని, గమ్యం ఎప్పుడూ ఆప వద్దని, వెళ్లే దారిలో ఎటువంటి ఆటంకాలు వచ్చిన, పట్టుదల వదిలి పెట్టొద్దని అన్నారు. టైక్వాండో మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన స్పై రింగ్ విభాగంలో బానోతు రుద్ర, సిహెచ్. అనూష, సిహెచ్. అఖిల, ఎమ్. పవన్, సిహెచ్. మణి దీపక్, ఇండి అబ్రహం, బి. మోక్షిత్, కట్ట విభాగంలో సిల్వర్ మెడల్ గెలుపొందిన టి. రిత్విక్, అనూష, ఎం. క్రాంతి కుమార్, రుద్ర గెలుపొందారు.

# 25న విడుదల కానున్న గని

విభిన్న కథలను ఎంచుకుంటూ సినీఇండస్ట్రీలో తనకుంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గని. బాక్సింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో ఉపేంద్ర, జగపతిబాబు,సునీల్ శెట్టి, నవీన్ చంద్ర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



కిరణ్ కొర్రపాటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లుఅరవింద్ సమర్పణలో అల్లుబాబీ, సిద్ధూముద్ద సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే చిత్ర బృందం విడుదల చేసిన ప్రచార చిత్రాలు, లిరికల్‌సాంగ్, టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. గతేడాది డిసెంబర్ చివరి వారంలో ఈ చిత్రం విడుదల కావాల్సింది. కానీ పోటీగా పుష్ప, శ్యామ్ సింగరాయ్ చిత్రాలు మంచి విజయం సాధించడంతో గని వాయిదా పడింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. మహాశివ రాత్రి కానుకగా ఈ చిత్రాన్ని ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఎస్ఎస్ థమన్ సంగీతం అందించిన ఈచిత్రంలో సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించింది. ఇక ఇదే రోజున శర్వానంద్, రష్మిక జంటగా నటించిన ఆడవాళ్లు మీకు జోహార్లు చిత్రంతో పాటు కిరణ్ అబ్బవరం నటించిన సెబాస్టియన్ పి.సి524 చిత్రాలు విడుదలవుతున్నాయి.

# మహేశ్‌బాబుతో రాజమౌళి కౌబాయ్ చిత్రం



మరో ప్రధాన పాత్రలో అపరచితుడు విక్రమ్?

టాలీవుడ్ ఇండస్ట్రీ గర్వించ దగ్గ దర్శకుడు రాజమౌళి. బాహుబలి సినిమాతో ప్రపంచం మొత్తాన్ని టాలీవుడ్ వైపు చూసేలా చేసిన ఘనత ఈయనది. రాజమౌళి సినిమా వస్తుందంటే నాలుగు వారాలు సినిమాలను వాయిదా చేసుకోవాలని బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్, స్టార్ ప్రొడ్యూసర్ కరణ్ జోహర్‌లు వెల్లడించారంటే ఈయన క్రేజ్ ఏంటో తెలుస్తుంది . ప్రస్తుతం ఈయన దర్శకత్వం వహించిన 'ట్రిపుల్ ఆర్' మార్చి 25న విడుదల కానుంది. ఈ చిత్రంలో జూ.ఎన్టీఆర్, రామ్‌చరణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం అనంతరం రాజమౌళి, మహేష్‌బాబుతో సినిమాను చేయనున్నాడు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులను రాజమౌళి తండ్రి విజేయేంద్ర ప్రసాద్ మొదలుపెట్టాడు. ఆఫ్రికన్ ఫారెస్ట్ యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రాన్ని రాజమౌళి తెరకెక్కిస్తున్నాడు. తాజాగా టాలీవుడ్ వర్గాల్లో అందుతున్న సమాచారం ప్రకారం ఇందులో మహేష్‌బాబుతో పాటు మరో స్టార్ నటించనున్నాడట. 'మహాన్' చిత్రంతో మంచి కంబ్యాక్ ఇచ్చిన చియాన్ విక్రమ్, రాజమౌళి-మహేష్‌బాబు చిత్రంలో కీలకపాత్రలో నటించనున్నట్లు సమాచారం. ఇందులో కథను మలుపు తిప్పే పాత్ర కోసం రాజమౌళి, హీరో విక్రమ్‌ను సంప్రదించారట. దీనికి విక్రమ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని టాక్. ఇప్పటికే రాజమౌళి- మహేష్‌బాబు కాంబోపై ప్రేక్షకులలో భారీ అంచనాలున్నాయి. ఇక ఇప్పుడు విక్రమ్ ఈ చిత్రంలో నటించనున్నాడనే వార్త సినిమాపై మరింత అంచనాలను పెంచుతుంది. ఇందులో నిజమెంతో తెలియాలంటే అధికారికంగా ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం మహేష్‌బాబు సర్కారు వారి పాట సినిమాతో బిజీగా ఉన్నాడు. మే 12న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ఇదివరకే ప్రకటించారు. ఈ చిత్రం అనంతరం మహేష్‌బాబు, రాజమౌళి ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది.



## 25న వస్తున్న ఆడవాళ్లూ మీకు జోహార్లు

యంగ్ హీరో శర్వానంద్, రష్మిక మందన్నా జంటగా నటించిన చిత్రం 'ఆడవాళ్లు మీకు జోహార్లు'. కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ చిత్రం షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ మూవీ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇంతవరకూ కూడా ఎప్పటి పనులను అప్పుడు పూర్తిచేస్తూ వచ్చారు. ఈ కారణంగానే ఈ సినిమాను ఈ నెల 25వ తేదీన థియేటర్లకు తీసుకురానున్నారు. దేవిశ్రీ ప్రసాద్ నుంచి వదిలిన పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. టైటిల్ ను బట్టే ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనే విషయం అర్థమైపోతోంది. హీరో పెళ్లి చూపుల ఎపిసోడ్ ఈ సినిమాలో ప్రధానమైన హాస్యాన్ని పండించనుంది. ఈ సినిమాలో రాధిక .. ఖుష్బూ .. ఊర్వశి ముఖ్యమైన పాత్రలను పోషించారు. కొంతకాలంగా వరుస పరాజయాలతో వెనుకబడిన శర్వానంద్‌కి ఈ సినిమా ఊరటనిస్తుందేమో చూడాలి.

## వరుస సినిమాలతో బిజీ అవుతోన్న రంగమ్మత్త



లాస్టియర్ 'పుష్ప' చిత్రంలో దాక్షాయణిగా అదరగొట్టిన అనసూయ.. ఈ ఏడాది రవితేజ 'ఖిలాడి' చిత్రంలోనూ నటించింది. రెండు వైవిధ్యమైన పాత్రల్లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచిన ఆమె.. అటు మలయాళ 'భీష్మపర్వం' చిత్రంతో నటిగా ఎంట్రీ ఇస్తోంది. ఈ నెల్లోనే సినిమా విడుదల కాబోతోంది. ఇక గోపీచంద్, మారుతి 'పక్కా కమర్షియల్' చిత్రంలో సైతం అనసూయ నటిస్తోంది. ఇదిలా ఉంటే.. మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం 'ఆచార్య' లో అనసూయ కీలకమైన పాత్ర పోషిస్తుండడం విశేషం. ఈ సినిమా ఇంకా విడుదల కాకుండానే అనసూయ మరో మెగాస్టార్ మూవీలోనూ నటించే ఛాన్స్ కొట్టేసిందని సమాచారం. మెహర్ రమేశ్ దర్శకత్వంలో చిరంజీవి నటిస్తోన్న 'భోళాశంకర్' లో అనసూయ ఓ డిఫరెంట్ రోల్ చేస్తోందని తెలుస్తోంది. తమిళ సూపర్ హిట్ 'వేదాళం' చిత్రానికిది అఫీషియల్ రీమేక్ అన్న సంగతి తెలిసిందే. ఇందులో చిరంజీవి చెలెలిగా కీర్తి సురేశ్ నటిస్తుండగా.. తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. త్వరలోనే అనసూయ షూటింగ్ లో జాయిన్ అవబోతోందట. ఒక్క సినిమాలోనే చిరంజీవితో నటించే అవకాశం రావడం గ్రేట్ అనుకుంటే.. అనసూయ బ్యాక్ టు బ్యాక్ రెండు చిత్రాల్లో నటించే ఛాన్స్ దక్కించుకోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అనసూయను 'భోళాశంకర్' చిత్రంలో కన్ఫర్మ్ చేస్తూ మేకర్స్ త్వరలోనే ప్రకటన ఇవ్వబోతున్నారు. మరి ఇందులో ఆమె పాత్ర ఎలా ఉంటుందో చూడాలి.

# బుట్టబొమ్మ డేట్స్ ఖాళీగా లేవట

టాలీవుడ్ హాట్ బ్యూటీ పూజా హెగ్డే ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఒక పక్క టాలీవుడ్ సినిమాలో నటిస్తూనే మరోపక్క కోలీవుడ్, బాలీవుడ్ లోను ఛాన్సులు పట్టేస్తుంది. దీంతో అమ్మడి కాల్షీట్లు అస్సలు ఖాళీగా లేవంట. ఇక మొదటిసారి పూజా పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతున్న రాధేశ్యామ్ లో నటిస్తోంది. ప్రభాస్ హీరోగా రాధాకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూ ఎట్టకేలకు మార్చి 11న రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమా కి సంబంధించిన ప్రమోషన్స్ అన్ని జరిగిపోయిన సంగతి తెలిసిందే. అయితే మరోసారి ఈ సినిమా ప్రమోషన్స్ ని భారీగా ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. ఇదివరకు రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ని ఘనంగా నిర్వహించిన మేకర్స్ ఈసారి కూడా భారీ సెట్ వేసి మరి అభిమానుల మధ్య జరపనున్నారని టాక్. ఈ మూవీ రిలీజ్ కు ఈ ఈవెంట్ ని దాదాపు రెండు వారాల ముందు జరపాలని ఏర్పాట్లు చేస్తున్నారట.అయితే ఈ ఈవెంట్ కి బుట్ట బొమ్మ హ్యాండ్ ఇచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని అంటున్నారు టాలీవుడ్ వర్గాలు. డేట్స్ అడ్జస్ట్ చేయలేకే పూజా హెగ్డే సతమతమవుతున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. దీనివల్లనే మేకర్స్ కి పూజ సపోర్ట్ చేయలేకపోతున్నదట. ఇకపోతే ప్రస్తుతం పూజా ఫ్యామిలీతో కలిసి వెకేషన్ లో ఎంజాయ్ చేస్తోంది. వచ్చిన వెంటనే బాలీవుడ్ మూవీ షూటింగ్ లో హాజరుకానుంది.



## వాల్తేరు బ్యాక్ డ్రాప్‌తో బాబీతో చిరు చిత్రం

### ప్రత్యేక పాత్రల్లో రవితేజ, బాబీ సంహాలకు ఛాన్స్

మెగాస్టార్ చిరంజీవి 154వ చిత్రం బాబీ దర్శకత్వంలో తెరకెక్కబోతున్న సంగతి తెలిసిందే. వాల్తేర్ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. దీనికి 'వాల్తేర్ వీరయ్య, వాల్తేర్ మొనగాడు' టైటిల్స్‌ను పరిశీలిస్తున్నట్టు ఇప్పటి వరకూ వార్తలొచ్చాయి.



అయితే ఇప్పుడు మరో టైటిల్ కోసం చిత్ర బృందం చూస్తోందట. త్వరలోనే ఓ మాస్ టైటిల్‌ను ప్రకటించబోతున్నారు మేకర్స్. ఇక ఈ సినిమాలో మాస్ మహారాజా రవితేజ ఓ ప్రత్యేక పాత్ర చేయబోతున్నట్టు తెలుస్తోంది. చిరు తమ్ముడిగా రవితేజ కీలక పాత్ర కథనే మలుపుతిప్పుతుందట. ఇదిలా ఉంటే.. ఇందులో నెగెటివ్ షేడ్స్‌తో ఉన్న పాత్రను తమిళ విలక్షణ నటుడు బాబీ సింహను మేకర్స్ కన్ఫర్మ్ చేశారని అంటున్నారు. ఈ విషయాన్ని ఇటీవల తమిళ మీడియాకిచ్చిన ఇంటర్వ్యూలో బాబీ సింహా రివీల్ చేశాడు. చిరంజీవితో నటిస్తున్నందుకు తనకు చాలా ఎక్సైటింగ్‌గా ఉందని చెప్పాడు. రెగ్యులర్ విలన్ పాత్ర కాదని, దీనికోసం తాను ప్రత్యేకంగా రెడీ అవ్వాలని తెలిపాడు. సందీప్ కిషన్ 'రన్' చిత్రంలో తెలుగు తెరకు విలన్ గా పరిచయం అయిన బాబీ సింహా తర్వాత 'పేట్ట, సామి 2' డబ్బింగ్ చిత్రాలతో తెలుగువారికి మరింత దగ్గరయ్యాడు. ఆపై 'డిస్కోరాజా, గల్లీరౌడీ' చిత్రాల్లోనూ తన మార్క్ చూపించాడు. లేటెస్ట్‌గా మహాన్ చిత్రంలో కూడా బాబీ సింహా ప్రేక్షకుల్ని పలకరించాడు. త్వరలో ఆయన నటించిన వసంత కోకిల చిత్రం విడుదల కాబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై రూపొందనున్న మెగా154కు దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా తాజా షెడ్యూల్ మొదలు కానుంది.

## ప్రేక్షకులను పలకరించనున్న ఆలియా

బాలీవుడ్ బ్యూటీ ఆలియాభట్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది.



నిర్మాత మహేష్ భట్ వారసత్వంగా ఇండస్ట్రీకి వచ్చినా తన నటనతోనే అభిమానుల్ని సంపాదించుకుంది. 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్', ఆ తర్వాత 'డియర్ జిందగీ, 'హైవే', 'రాజీ' వంటి సినిమాలతో పాపులారిటీ సంపాదించుకున్న ఆలియా ఇప్పుడు 'గంగూబాయి కతియావాడి' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనుంది. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ట్రైలర్.. ఆలియా నట విశ్వరూపాన్ని చూపించింది. డైలాగ్ డెలివరీలోనూ స్టార్ హీరోలకు సమానంగా సత్తా చాటింది. ఈ సినిమాతో ఆలియా బాలీవుడ్ నెంబర్1 హీరోయిన్‌గా చక్రం తిప్పుదింటూ ఇప్పటికే పలువురు ప్రముఖులు సైతం భావిస్తున్నారు. ప్రస్తుతం ఆము పుష్పచిత్రాన్నిచూసి అల్లుకు ఫిదా అయ్యింది. ట్రిపుల్ ఆర్‌లో కూడా నటించింది. అల్లుతో నటించాలన్న ఈ సుందరి చీరకట్టులో తన అందాన్ని మరింత ద్విగుణీకృతం చేసింది.

## బాయ్ ఫ్రెండ్ అంటూ...యాడ్ చూపిన మాళవిక

సౌత్ స్టార్ హీరోయిన్ మళవిక మోహన్‌పై నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఇతడితోనే ప్రేమలో ఉన్నానంటూ



వాలంటైన్స్ డేకు ఆమె షేర్ చేసిన వీడియోపై ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. బాయ్‌ఫ్రెండ్ పరిచయం చేస్తానని చెప్పి ..నువ్వు చేసేది ఇదా అంటూ నెటిజన్లు ఆమెను వీపరితంగా ట్రోల్ చేస్తున్నారు. అసలేం జరిగిందంటే.. సోమవారం ప్రేమికుల రోజు సందర్భంగా మాళవిక ఓ వీడియో షేర్ చేసింది. ఇందులో ఆమె ఎమోషనల్ వర్డ్స్‌తో తన ప్రేమను పరిచయం చేస్తున్నట్లు చెప్పింది. తీరా చూస్తే అది తను పనిచేసిన కమర్షియల్ యాడ్. స్కోడా స్లావియా కారును ప్రమోట్ చేస్తూ ఈ వీడియోను షేర్ చేసింది. నిజంగానే తన ప్రియుడిని చూపిస్తుందని ఎంతో ఆసక్తిగా ఎదురు చేసిన ఫ్యాన్స్, ఫాలోవర్స్ కంగుతినెలా ఉంది ఈ వీడియో. దీంతో దీనిపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ మాళవికపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఎమోషన్స్‌తో ఆడుకోకు, వావ్ ఈ బాయ్ ఫ్రెండ్ సూపర్, మోస్టియెంట్ హ్యాండ్సమ్ అంటూ ఆమె పోస్ట్‌పై వ్యంగ్యంగా స్పందిస్తున్నారు. ఇటీవల మళవిక.. త్వరలోనే తన బాయ్‌ఫ్రెండ్ ఎవరో చెప్పాస్తానంటూ ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసిన సంగతి తెలిసిందే.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**రాయికల్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** మండలంలోని ధావన్ పల్లి గ్రామంలో సంత్ సేవాలాల్ 283 వ జయంతి పురస్కరించుకొని గ్రామంలోని శ్రీ సంత్ సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా సంఘం అధ్యక్షులు శ్రీ మాలవత్ సురేందర్ నాయక్ మాట్లాడుతూ.... శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఐదవ ధర్మ గురువు బంజారాలు సన్మాన మార్గంలో నడవాలని చేసిన కృషిని స్మరించుకుని బంజారాల సంస్కృతి వేషధారణ జీవన విధానం మరియు



యావత్ బంజారా జాతిని ఏకతాటిపై తీసుకు వచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య యమున రవి, ఉప సర్పంచ్ ఆపావత్ బిక్కునాయక్, సేవాలాల్ మహారాజ్ జిల్లా అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బి. తిరుపతి నాయక్, మాజీ సర్పంచ్ రెబ్బాస్ మల్లయ్య, రాజేందర్, బంజారాల నాయక్ బానావత్ హంజారియా నాయక్, బాణావత్ శ్రీరామ్, గూగ్లావత్ రాజన్న, బానవత్ కిషన్నాయక్, లక్ష్మణ్ నాయక్, గంగాధర్, తిరుమల్, రవి, వెంకటేష్, వాలు ప్రసాద్, సురేష్, భూక్యా రాజు, లవంగం రాజలింగం మాలవత్ వెంకటేష్, రవి బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ ముందస్తు జన్మదినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. మరియు కొడిమ్యాల మండలం లోని గంగారం తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గంగారం తండా సర్పంచ్ బొజ్జ నాయక్, జెడ్పీటీసీ పుణుగోటి ప్రశాంతి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణ రావు, కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ రాజ నరసింగరావు, టిఆర్ఎస్ మండల



అధ్యక్షులు పులి వెంకటేష్, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, కొడిమ్యాల మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com